ఆంధ్రపత్రిక

317368

The Andhra Patrika, Madras. Regd. No. M. 1118 Vol. 36 No. 4 MONDAY 4th APRIL 1949 వెల ఒకఅణా Founder: K. Nageswara Rao

ఆత్మరక్షణ, దురాక్రమణ ప్రతిఘటన: ఇదే అట్లాంటిక్ సమాఖ్య లక్ష్యం

యుద్ధవిరమణకు ఇజ్రేల్ ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వాల ఒప్పందం

సంతకాలు జరుగబోతున్నవని రోడ్స్ దీవిలోని మధ్యవర్తి కార్యాలయం ప్రకటన

రోడ్స్, ఏప్రిల్ 2: ట్రాన్స్ జోర్డాన్ - ఇజ్రేల్ ప్రభుత్వాల మధ్య యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు బహుశా రేపు రాత్రికి జరుగగలవని ఇక్కడ సమితి మధ్యవర్తి కార్యాలయం ప్రకటించింది. ఉభయపక్ష ప్రతినిధివర్గాలు ఈ సాయంత్రం తమ అభిప్రాయభేదాలను చాలావరకు పరిష్కరించుకొని, తమకు ఒప్పందం కుదిరినట్లు మధ్యవర్తి రాల్ఫ్ బంచ్‌కి తెలియజేశారు.

యుద్ధవిరమణ ఒడంబడిక అంతిమ స్వరూపాన్ని డా॥ రాల్ఫ్ బంచ్ ఈ రాత్రి అంతా కూర్చొని తయారు చేస్తున్నాడు. ఉభయరాజ్యాల వ్యాఖ్యలపై కావలసిన సర్దుబాటు పెడుతున్నాడు. ఒడంబడిక సర్వ్యథా సావధానుసాయిదా తయారు కావడానికి రాత్రి పూర్తిగా పట్టవచ్చు.

త్వరలో ఢిల్లీకి డా॥ షరీర్ రాక

నెహ్రూతో చర్చించే ఉద్దేశ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ఇండోనీషియా వ్యవహారాలపై పండిత నెహ్రూతో సంప్రతింపులు జరపడానికై న్యూయార్కుకు పోయే ముందు, మాజీ ఇండోనీషియా ప్రధాన మంత్రి డా॥ సుల్తాన్ షరీర్ గారు త్వరలోనే న్యూఢిల్లీకి వస్తారని తెలుస్తున్నది. వీరు ఇండోనీషియా పక్షాన భద్రతా మండలిలోనూ, ఐక్యరాజ్య సమితి సమావేశములోనూ వాదించడానికై వెడుతున్నారు. —గ్లోబ్.

రష్యా అధిక్షేపణకు విదేశమంత్రుల సమాధానం

ఐక్యరాజ్య సమితి ఆశయాలకు ఏమాత్రం విరుద్ధం కాదని వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 2: ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికయెడ రష్యా తెల్పిన అధిక్షేపణకు అట్లాంటిక్ రాజ్యముల విదేశాంగ మంత్రులు నేడిక్కడ సంయుక్తముగా సమాధానమిచ్చిరి. ఈ ఒడంబడిక కేవలం ఆత్మరక్షణోద్దేశ్యంతో చేసుకున్నదే కాని ఒకానొక రాజ్యముపై లేదా రాజ్యకూటమిపై దురాక్రమణ నెరపవలెనన్న ఆలోచనతో కుదుర్చుకున్నది కాదనీ విదేశాంగ మంత్రులు ఈ ప్రకటనలో విస్పష్టము చేసిరి.

"ఏదో ఒక రాజ్యమును ఎదుర్కొనుటగాక దురాక్రమణను ఎదుర్కొనుటకు ఈ ఒడంబడిక ఉద్దేశించబడినది. గత జనవరిలో సోవియట్ విదేశాంగ కార్యాలయం చేసిన ప్రకటనకూ, అట్లాంటిక్ ఒడంబడికపై క్రొత్తగా వచ్చిన ఈ అధిక్షేపణకూ అభిప్రాయములలో ఏ విధా వ్యత్యాసం కన్పించడంలేదు. కాబట్టి రష్యా తెల్పిన అధిక్షేపణ, ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికలో ఉన్న గుణదోషాలను గాని సమితి ప్రణాళికకు ఒడంబడికకూ ఉన్న సాదృశ్య వ్యత్యాసములను గాని పరిశీలించి చేసినది కాదు. నెపము లెన్నుటయే పనిగా పెట్టుకొని ఈ అధిక్షేపణ చేసినట్లు కన్పించుచున్నది. ఇటువంటి దుర్వ్యాఖ్యానములకు ఆరోపణలకు ఒడంబడిక పాఠమే తగిన ప్రత్యుత్తరం. సమితి ప్రణాళికలో నిర్వచించిన ఆశయములతో ఈ ఒడంబడిక సంపూర్ణముగా ఏకీభవించుచున్నది. ఒకానొక దేశముతోగాని రాజ్యకూటమితోగాని ఎదురునిలిచి పోరాడవలెనని గాక దురాక్రమణను ప్రతిఘటించవలెనన్న ఉద్దేశ్యముతో ఈ ఒడంబడిక

[2 వ పేజీ చూడుడు]

ఇండియా పాకిస్థానలతో చర్చలు

గార్డన్‌వాకర్ సంతృప్తి

కరాచీ, ఏప్రిల్ 2: తనరాయబారము ఫలవంతమైనందుకు కామన్‌వెల్తు సంబంధముల పార్లమెంటరీ అండరు సెక్రటరి పాట్రిక్ గార్డన్‌వాకరు సంపూర్ణముగ సంతృప్తి వెల్లడించిరి. ఈయన ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములతో చర్చలు జరుపుచుండెనని పాఠకులకు తెలిసియే యున్నది. స్వదేశమునకు తిరిగి వెళ్ళుచు వాకర్ గారు నేటిరాత్రి యిచ్చటికి వచ్చిరి. సోమవారము ఉదయము ఆయన లండనుకు బయలుదేరి వెళ్ళును. రేపు ఆయన పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌గారిని చూచును. గత అక్టోబరు మాసములో జరిగిన కామన్‌వెల్తు ప్రధానుల సభవల్ల ఉత్పన్నమైన విషయములను చర్చింప వివిధ అధినివేశములకు పంపబడిన వారిలో బ్రిటిష్ రాయబారులలో గార్డన్ వాకరు ఒకరు.

అట్లాంటిక్ ఒడంబడికలో ఉత్తరోత్తరా దక్షిణాఫ్రికాకు స్థానం

మార్షల్ స్మట్స్ అభిభాషణ

కేప్‌టౌను, ఏప్రిల్ 2: ఆఫ్రికా ఉత్తరోత్తరా అట్లాంటిక్ ఒడంబడికలో కలుపుకొనబడునని మాజీ ద. ఆఫ్రికామంత్రి జనరల్ స్మట్సు జోహన్సుబర్గ్ స్టార్ పత్రికా ప్రతినిధితో చెప్పెను.

"పశ్చిమ ఐరోపా యూనియను రక్షణకును, ఐరోపాదేశములు కోలుకొను కార్యక్రమము సాగుటకును, ఈ ఒడంబడిక అవసరమై యున్నది. ఈ ఒడంబడిక ఐక్యరాజ్యసమితి ప్రణాళిక ననుసరించి గావించుకొనబడిన ప్రాంతీయ ఒడంబడికయే యైనను ఆచరణలో మాత్రము అది ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘస్థానము నాక్రమించును. ఐక్యరాజ్యసమితి భద్రతా రక్షణను నిరుపయోగము గావింపబడినది. ఈ ఒడంబడిక లేనియెడల 15 రోజులలో రష్యా అట్లాంటిక్ తీరములకు చేరగలుగును. రష్యాను ఆపగలదేదియు లేదు. పశ్చిమమున తన ప్రయత్నములు భగ్నముగుటచేతను, పశ్చిమ రాజ్యముల వారు తన్ను నిరోధించుటవలనను రష్యా ప్రాచ్యఖండము వైపునకు దృష్టి మరల్చినది. అచ్చట సంపూర్ణముగా క్రొత్త పరిస్థితి ఉదయించుచున్నది' అని జనరల్ స్మట్సు చెప్పెను.

తెల్లవారి నాయకత్వమున ఆసియా దేశములవారు తమ వ్యవహారములను తాము నిర్వహించుకొనుట బాగుగా నేర్చుకొనలేదని, ఆసియా దుర్భర దుస్థితియందున్నదని జనరల్ స్మట్సు చెప్పెను.

సరిహద్దు రాష్ట్రంలో క్రమశః ఎర్రచొక్కాదళం ఖైదీల విడుదల

పెషావరు, ఏప్రిల్ 2: మార్చి 7 వ సరిహద్దురాష్ట్రీయ ఎసెంబ్లీ బడ్జెట్ సమావేశము ప్రారంభమైనప్పటినుండి రాజకీయ డిటెన్యూలను క్రమేపి విడుదలచేయు విధానమును సరిహద్దురాష్ట్రీయ ప్రభుత్వమవలంబించుచున్నారని భారత యూనైటెడ్ ప్రెస్ వారికి విశ్వసనీయవర్గములద్వారా తెలియవచ్చినది. పాకిస్థాను యెడల భక్తికలిగియుందుమని, సత్ప్రవర్తనకలిగియుందుమని హామీయివ్వగా 31 ఎర్రచొక్కాలవారిని విడుదలచేసిరని తెలియుచున్నది. ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ గారి చిన్నకొడుకు ఖాన్ అబ్దుల్ వలీఖాను ఒకనెల పెరోలుపై విడుదలకాబడెను.

గఫూర్‌ఖాన్‌గారి పెద్దకొడుకు ఖాన్ అబ్దుల్ గనీఖాను త్వరలో విడుదల గావింపబడునని అనధికార వార్తలవలన తెలియుచున్నది. ఖాన్ అబ్దుల్ గనీఖాను భారతదేశము అవిభక్తముగా నుండినప్పుడు భారత ఎసెంబ్లీ సభ్యుడుగా నుండెను.

ఢిల్లీలో ఇండియా పాకిస్థాన ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిలు 2: సం॥రా॥ ప్రభుత్వము ప. పంజాబు ప్రభుత్వము వారికి సప్లయిచేసిన బొగ్గుకి పాకిస్థాను ద్రవ్యము చెల్లించు విషయమును విచారింప నేడు అంతరధినివేశసభకు హాజరైన పాకిస్థాన్ భారతదేశ ప్రతినిధులు అంగీకరించిరని ఒక పత్రికా ప్రకటన తెలుపుచున్నది. మిగులు సామగ్రిలో పాకిస్థాను ప్రభుత్వావసరములనుగూర్చియు, జర్మనీ నుండి పరిహారముగా లభించిన నాల్గు యంత్రములను బొంబాయినుండి ఓడలలో పంపుటనుగూర్చియు విచారింపవలెనంటకు సభవారు నిర్ణయించిరి.

సభవారేర్పరచిన అధికారస్థ కమిటీలు పరిశీలించిన 12 అంశములలో ఈ క్రింది అంశములు కలవు: (1) చిత్రవస్తుప్రదర్శనశాలలయందలి వస్తువుల విభజన, (2) భారతదేశ ట్రోప్లసర్వే, (3) రైల్వేస్ సంబంధములు ఇండియా పాకిస్థానలమధ్య రైల్వే ప్రయాణము, (4) సివిల్ వైమానిక ఆస్తులలో పాకిస్థానువాటా.

సింధునుల సద్దుబాటునుగూర్చియు, హైదరాబాదు హామీ పత్రమునుగూర్చియు, అవిభక్త భారతదేశ ఆస్తిలో తమకు వాటా రావలెనని పాకిస్థానులోని రాష్ట్రీయులు కోరిన కోర్కెను గూర్చియు ఉభయ అధినివేశముల మంత్రులు కలిసి విచారణ గావించిరి.

అధికారులతో కూడిన కమిటీలు సమర్పించు నివేదికలను సభవారు శేషపరిశీలించెదరు. ఈ నివేదికలపై నిర్ణయములు గావించిన తరువాత నేడు చర్చింపబడిన విషయములపై సభవారు చర్చసాగింతురు.

అఖిల సోవియెట్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్: బ్రిటనుకు ఆహ్వానం

లండన్, ఏప్రిల్ 2: అఖిల సోవియెట్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమావేశం మాస్కోలో ఏప్రిల్ 19-వ తేదీనుండి ప్రారంభం కానున్నది. బ్రిటిష్ కార్మిక సంస్థలలో నాల్గింటిని ప్రతినిధి వర్గాలను పంపవలసినదని ఈ సభ వారు కోరారు. ఈ నాల్గు కార్మిక సంస్థలపేర్లు (1) ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ (2) లండన్ ట్రేడ్స్ కౌన్సిల్ (3) గ్లాస్గో ట్రేడ్స్ కౌన్సిల్ (4) లంకాషైర్ ట్రేడ్స్ కౌన్సిల్స్ ఫెడరేషన్.

మెకెంజీకింగు దినచర్య పుస్తకాల విక్రయం

ఒట్టావా, ఏప్రిలు 2: కెనడా యుద్ధకాల ప్రధానమంత్రి, మెకెంజీకింగు తన ఆత్మకథను వ్రాయడం విరమించుకున్నారు. ఆయన తన దినచర్య గ్రంథాలను, స్వంత కాగితాలను 9,75,000 రూపాయలకు న్యూయార్కులోని రాక్‌ఫెల్లర్ సంస్థకు విక్రయించనున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. —గ్లోబ్

మద్రాసురాష్ట్ర జమీందారీ రద్దు బిల్లుకు గవర్నర్ జనరల్ ఆమోదం

మద్రాసు, ఏప్రిల్ 3: నేడు రాష్ట్ర ప్రభుత్వమునకు వచ్చిన సమాచారమును బట్టి మద్రాసు జమీందారీ రద్దు బిల్లుకు గవర్నరు జనరలు అనుమతినిచ్చెనని తెలిసినది. ఈ జమీందారీల రద్దువిషయంలో చేయబడిన బిల్లులందు ప్రథమంగా గవర్నరు జనరలు అనుమతిని పొందినది మద్రాసు బిల్లు. చట్ట సంబంధమైన లోపము లేవో యున్నవని బీహారు బిల్లు తిరిగి పంపబడినది. మద్రాసు బిల్లు కళా వెంకటరావుగారు రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు తయారైనది. దీనిని పురస్కరించుకొని మద్రాసు ప్రభుత్వము 2800 జమీలను, 350 ఈనాములను వశము చేసకొనగలరు. వీటి విస్తీర్ణము 140 లక్షల ఎకరములు. ఇవ్వవలసిన పరిహారము రు.17½ కోట్లు. గవర్నరు జనరలు అనుమతి రాగలదనే పరిహారము ఇచ్చే పద్ధతిని గురించి నిబంధనలు తయారుచేయుట ఆరంభించినది. ఇవి సిద్ధమైన వెంటనే అమలు జరుపుటకు శాసనసభయందు ప్రతిపాదింపబడును.

సంస్థాన కాంగ్రెసువాదులతగాదాలతీర్పు వినోబాభావేమధ్యవర్తిత్వం

సికిందరాబాద్, ఏప్రిల్ 2: మధ్యవర్తిగానుంటి తీర్పునిచ్చి హైదరాబాదు సంస్థాన కాంగ్రెసువాదుల తగాదాలను పరిష్కరించవలసినదని శ్రీ వినోబాభావేగారిని అడిగినట్లు ఇక్కడ తెలిసినది. ఏప్రిల్ 6 వ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు, స్వామి రామానందతీర్థ, శ్రీ భావేగారి సమక్షమున చర్చలు జరిపెదరట. వారిద్దరికి ఏకీభావము కుదురని పక్షమున శ్రీ భావేగారు తమ తీర్పునిచ్చెదరు. ఇంతవరకు రాజీ కుదురకపోవటానికి, కొన్ని అవాంతరములున్నవి. ప్రాథమిక సభ్యులను చేర్చుట ఉభయవర్గములు ఆపిరి. కాని ఇదివరకటి రశీదులు ఇవ్వలేదు. ఆ లెక్కలు తేలలేదు.

రాజీకి అన్నిటికన్న పెద్దనిరోధకముగానున్నది కాంగ్రెసు కార్యదర్శి పదవి. తమ వర్గమునకు ఈ పదవిని స్వామిజీ వాగ్దానముచేసెనని దేశాయివర్గమువారు చెప్పుచున్నారు. తానలాంటి వాగ్దానమివ్వలేదని స్వామిజీ తెలుపుచున్నాడు. ఇదేకాకుండా ఇంకా చిన్నవిషయాలు రాజీకి అడ్డుపడుతున్నవి. ఒక కార్యకర్త సభ్యుడన్నట్లు మనుష్యుని "స్వప్రతిష్ఠ" అనేది ప్రతిబంధకమవుతున్నది. ఇప్పుడు వినోబాభావే తీర్పు యివ్వడానికి అంగీకరించెను. కాబట్టి అన్ని సమస్యలు పరిష్కారమగునన్నని ఆశించవచ్చు.

భారతదేశంలో వైస్రాయ్ చారి ఆయన భార్య వచ్చి అజంతా, ఎల్లోరా గుహలను చూచివచ్చిరి. మిలిటరీ గవర్నరు అతిథులుగా, వారిక్కడ నాలుగురోజులుందురు.

వానచినుకులు

మద్రాసు, ఏప్రిల్ 3: నేడుదయం అతి ఉక్కపోత్తు: 10 గంటలకు ఒక నిమిషము కొద్దిగా చినుకులు పడినవి.

49 కోట్లు విలువచేసే ముడిప్రత్తి దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ఈ సంవత్సరం జనవరితో అంతమైన పదిమాసాలలో భారతదేశం సుమారు 49 కోట్ల రూపాయల ఖరీదుకలిగిన 1,19,874 టన్నుల ముడిప్రత్తిని దిగుమతిచేసివున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ మొత్తంలో సగానికిపైగా, 32 కోట్ల రూపాయల ఖరీదుకలిగిన ముడిప్రత్తి ఈజిప్టు, పశ్చిమపాకిస్థానులనుండి దిగుమతి చేయబడింది. —గ్లోబ్.

14 గురితో నూతనమంత్రివర్గం

వివిధవర్గాలకు ప్రాతినిధ్యం విషయమై ఒప్పందం

ఢిల్లీకి శ్రీ కామరాజనాడారుగారి ప్రయాణం

చెన్నపురి, ఏప్రిల్ 3: శ్రీ కామరాజ నాడారుగారు నిన్న రాత్రి తమకూ సుబ్బరాయన్‌గారికీ మంత్రివర్గనిర్మాణ సందర్భమున జరిగిన సంప్రతింపులు ఫలించినవనియు, ఇకముందు నాయకుని ఎన్నిక ఏకగ్రీవముగా జరుగునని ఆశించుచున్నామనియు చెప్పిరి.

నేడు శ్రీ కామరాజ నాడారుగారు ఢిల్లీ వెళ్లుటతో రంగస్థలము పూర్తిగా ఢిల్లీకి మారినది.

మంత్రుల సంఖ్యను 14 వరకూ విస్తరించుటకు ఒప్పందము జరిగినదనియు అందు మంత్రివర్గ పక్షమునకు 8, స్థానములు ప్రకాశం సుబ్బరాయనువర్గమునకు ఆరుస్థానములు ఇవ్వవచ్చుననియు తెలియుచున్నది.

మంత్రివర్గపక్షమున శ్రీ కుమారస్వామిరాజా, గోపాలరెడ్డి, భక్తవత్సలం, మాధవమేనన్, చంద్రమౌళి, సంజీవరెడ్డి, డా॥ రాజన్, శెట్టిగారలు ఉందురని తెలుపుచున్నారు. ప్రకాశం, సుబ్బరాయను పక్షమునుండి డాక్టర్ సుబ్బరాయన్, బెజవాడ విశ్వనాథం, కె. ఆర్. కరంత్ గారలు ఖాయముగా ఉండగలరనియు, సి. పెరుమాళ్‌స్వామిరెడ్డి, పళనిస్వామి గౌండర్ గారలపేర్లుకూడా జాబితాలో ఉన్నవనియు తెలియుచున్నది.

క్రయిస్తవ స్థానముతంగస్వామినాడారు గారికి ఇచ్చినచో హరిజనస్థానము వి.ఎస్. మూర్తిగారికి, హరిజన స్థానము మునుస్వామి పిళ్ళగారికి ఇచ్చినచో క్రయిస్తవ స్థానము డా॥ శామ్యూల్ గారికి ఇవ్వవచ్చుననియు చెప్పుచున్నారు.

పళ్ళంరాజు, సీతారామరెడ్డిగారి పేర్లు ఆలోచనలో ఉన్నవి.

డాక్టర్ వరదరాజులు నాయుడు విజ్ఞప్తి

సేలం, ఏప్రిలు 2: చెన్నరాజధానికి శాసనసభా కాంగ్రెస్ పక్షములోని సమర్థత కలిగినఅయిదురుగురు పెద్దమనుష్యులతో కూడిన మంత్రివర్గము ఏర్పడవలెనను ఒక సూచనను చేయుచు డాక్టరు పి. వరదరాజులు నాయుడు క్రొత్తగ కాంగ్రెసు శాసనసభా పక్షనాయకుడుగ ఎన్నిక అయిన శ్రీ పూసపాటి కుమారస్వామి రాజా గారికి ఒకలేఖ వ్రాసిరి.

రాజాగారు నాయకుడుగ ఎన్నుకొనబడినందుకు అభినందించుచు లేఖ వ్రాసిరి.

ఏ సంపర్కములోకూడ పార్లమెంటరీ కార్యదర్శులను నియమించవద్దు. కాంగ్రెస్ శాసనసభ్యులు పదవులకొరకు కొట్లాడుకొనుటచూచి దక్షిణాదివారికి తల పట్టిపోయినది. శాసనసభ్యులు ఇట్లా పోట్లాడుకొనటను ఇక ప్రజలు సహించరని డా॥ నాయుడు హెచ్చరించిరి.

రిపబ్లిక్‌ను అధినివేశ రాజ్యములతో అనుబంధించే సూత్రం

కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశ లక్ష్యం

లండన్, ఏప్రిల్ 2: బ్రిటిష్ అధినివేశ రాజ్యకూటములోని 8 స్వతంత్రదేశములను భవిష్యత్తులోకూడా సహకారం చెడనివ్వకుండా వాటిని వీలైనంత సన్నిహితముగా బంధించివుంచే సూత్రం ఒకటి కనిపెట్టడమే లండన్‌లో జరుగనున్న ప్రధానమంత్రుల సమావేశంయొక్క ప్రధానోద్దేశం.

ఆగస్టులో ఇండియా రిపబ్లిక్ కావలసి యున్నది. కాబట్టి యిట్టి సూత్రము నొకదానిని జరూరుగా కనిపెట్టవలసివచ్చినది. రిపబ్లిక్ అయిన దేశమును బ్రిటిష్ సింహాసనాధీనమైన అధినివేశ రాజ్యములతో అనుబంధించుట యెట్లు అన్నదే ఈ సమావేశంలో పరిష్కరించవలసిన సమస్య. ఈ సమస్య అనేక రాజ్యాంగ సంబంధమైన చిక్కులతో కూడుకొని యున్నది. అధినివేశరాజ్యకూటమి యన్న వ్యవస్థను ఆధారభూతమైన ప్రాతిపదిక సూత్రములను అనగా బ్రిటిష్ సింహాసనము నకు విధేయత ఇత్యాదిని సవరించవలసి కొలుకాకపోవచ్చును. అందుచేత బ్రిటిష్ సింహాసన విధేయతపై ఆధారపడిన అధినివేశ రాజ్యములతో ఇండియాలం రిపబ్లిక్కులు ఎట్లైనా ప్రత్యేక సంబంధం పెట్టుకోడానికి వీలవుతుందేమో చూడవలసి

మద్రాసు యూనివర్సిటీ

నోటిఫికేషన్

ఇంటర్మీడియేట్, ప్రవేశపరీక్షలు, సంగీత శిరోమణి-ప్రెలిమినరీ పార్టు II, ప్రాచ్యభాష ప్రాథమిక పరీక్షలు-ప్రారంభ తేదీలు మార్చబడుట.

పరీక్ష	ప్రారంభ తేదీలు
ఇంటర్మీడియేట్—పార్టు I	18-4-49 సోమవారము
డిటో పార్టు II	2-5-49 సోమవారము
డిటో పార్టు III	20-4-49 బుధవారము
ప్రవేశ పరీక్షలు (ఓ. టి. & ఇంటర్మీడియేట్ గ్రూప్ డి)	2-5-49 సోమవారము
సంగీత శిరోమణి ప్రెలిమినరీ—పార్టు II	2-5-49 సోమవారము
ఓరియంటల్ టైటిల్సు, ప్రెలిమినరీ	21-4-49 గురువారము

అభ్యర్థులు యిదివరకే హాజరైన లేదా యిదివరకే జారీచేయబడిన హాలు టిక్కెట్లు పొంది ఎన్నుకొన్న సెంటర్లవద్దనే పరీక్షలకు హాజరు కావలెను. వారు క్రొత్త ఐడెంటిటీ సర్టిఫికెట్లను పొంది వాటిమీద ఐడెంటిటీ ఆఫీసరు యెదుట సంతకము చేయవలెను. వివరములు గల వైంబిల్లును, మద్రాసు, ఫోర్టు సెంట్ జార్జి గెజటును చూచుకొనవలెను.

యూనివర్సిటీ బిల్డింగ్సు, చేపాక్, మద్రాసు.
31-3-1949

ఆర్. రవి వర్మ,
ఆక్టింగు రిజిస్ట్రారు.

తాళ్ళపాక అన్నమాచార్యుని దివ్యస్మృతి

తిరుపతిలో దేవస్థాన కమిటీ

అధ్వర్యాన వర్థంతి: ప్రముఖుల ప్రశంస

తిరుపతి, ఏప్రిల్ 2: "శ్రీ అన్నమాచార్యోత్సవమును ప్రారంభించు భాగ్యము నాకు ప్రసాదించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము కమిటీవారికి నా వందనములు. ఇటువంటి మహోత్సవమును నెలకొల్పి సాగించిన కమిటీవారిని, వారికి దోడ్పడిన శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయము వారిని, అందును ముఖ్యముగ నాకు గురుతుల్యులైన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారిని ఎంత ప్రశంసించినను చాలదు.

నేను నిజముగా ఉత్సవ దినమే. ఉత్సవమంటే గర్వమని కూడా ఒక అర్థం ఉంది. నేడు మనకు గర్వకారణం లేకపోలేదు. ఆంధ్ర ద్రవిడ కర్నాటక భాషలలో సంకీర్తన పద్ధతికి సృష్టికర్త అయిన శ్రీ అన్నమాచార్యుని మనవాడన్న గర్వము సహజము కదా. అటువంటి మహనీయుని దివ్యస్మృతికి జరుగుచున్న ఈ యుత్సవము పావనమైన సందర్భము. ఆ కీర్తనాచార్యుని స్మృతి వాసనలు మన జీవితాలను పరిమళ భరితములుగా చేయుగాక! ఈ యుత్సవము అన్నమాచార్యునిదని చెప్పుకొన్నను యథార్థంగా ఇది శ్రీ వెంకటేశ్వరునిదే. భాగవతారాధన భగవదారాధనయే కదా," అని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాకాల వెంకట రాజమన్నారుగారు తమ అధ్యక్షోపన్యాసములో చెప్పిరి.

వైశిష్ట్యము ప్రకటించే ప్రతిమలు, స్తంభములు, చిత్రములు, అభరణములు, నాణెములు ఈ ప్రాంతమున దాగి ఉన్నవి. త్వరితగతిని పూర్వమే వాటిని సేకరించి రక్షించుట మన కర్తవ్యము. వీటిని ప్రదర్శించుటకు ఒక భవనము, ఒక సోపానాగారము అవశ్యకము.

నా కోరికలు పెరుగుచున్నవి. ఇక ఈ ప్రస్తావను చాలించి నేటి ఉత్సవ నాయకుడైన అన్నమాచార్యులవారిని గురించి నాలుగు మాటలాడి ముగించెదను.

శ్రీ అన్నమాచార్యుడు ఇప్పటికి అయిదువందలేండ్లకు పూర్వమే జీవించిన మహాపురుషుడు. అతని జీవితమునకు సంబంధించిన చరిత్రాంశములను విపులముగా చెప్పుటకు తగినవాడను నేను కాను. ఆ కార్యము నిర్వహించుటకు అర్హులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారే. శాస్త్రిగారి పాండిత్యము, రసికత్వము, ధీమహిమ తెలియనిది కాదు. వారు ఆంధ్ర భాష కొనర్చినసేవ అత్యద్భుతమైనది.

మహోత్సవము

తిరుపతి దేవస్థానం ఉన్నతపాఠశాల ఆవరణములో తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులైన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వర్థంతిమహోత్సవం నేత్రశోభాయమానముగా జరిగెను.

ఓర్చుకొనిపుండరాదని చెప్పి శ్రీ అన్నమాచార్యులవారి చిత్రమును బహిర్గతము చేసిరి.

తరువాత, శ్రీ రాజమన్నారుగారు తమ ప్రారంభోపన్యాసమును ఇచ్చిరి. అన్నమాచార్యులవారి కొన్ని పద్యములను రాగములతో చదివిరి.

శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారు, చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లైగారు...

ప్రభాకరశాస్త్రిగారి ఉపన్యాసం

రోజెన్ హత్య చేయబడిన వైనము

ప్రాసిక్యూషన్ సాక్షికథనము

హైదరాబాద్, ఏప్రిల్ 2: సి. డి. కోర్టుకు (గ్రోంక) ఇంజనీరు ఏనిస్ంగా మరణించినట్టి సల్డ్సాన్ సుజాం మొహి ద్దిన్ నేడు ప్రాసిక్యూషన్ పక్షమున ఇచ్చిన సాక్ష్యమందు తెలిపెను. సెప్టెంబరు 13 వ తేదీను హాజరు చేయబడిన అప్పుడు సత్యాగ్రహం చేసి తనను కూడ తన రోజెన్ హతం చేయాలని చెప్పాడు. తరువాత 14 వ తేదీన ముస్తాయి మరల భోజనశాలయందు కలిసినపుడు అదేమాట తిరిగి చెప్పెను. మేము 12 మందిమున్నామని ముస్తాయి అన్నదు...

కొరకు తమ రెండుగోజులుగా ఆహారం లేదని నేను తిరిగివచ్చిన తరువాత కొపంతో నాతో వరంగల్ నాపెట్టారు. అప్పుడు అందరినీ తీసికొని హైదరాబాదుకు వచ్చియుండాను...

విదేశమంత్రుల జవాబు

1 వ పేజీ తరువాయి

కుముక్కు కోనవేసినదని ఈ ఒడంబడిక పాఠమే రుజువు చేయుచున్నది."

అట్లాంటిక్ ఒడంబడిక సమితి ప్రణాళికను విరుద్ధముగా ప్రచారము చేసిన ఆరోపణను ఖండించుటయే ఇక్కడ సమావిష్టులైయున్న అట్లాంటిక్ రాజ్య విదేశాంగ మంత్రుల కార్యక్రమంలో తొలిసభ అయినది. అట్లాంటిక్ ఒడంబడిక సమితి ప్రణాళికతో అక్షరములతోనే గాక, భావములతో...

"భారతదేశ స్వతంత్రప్రతిపత్తికి ఎటువంటి విఘ్నము కలుగనివ్వము"

లండన్ సమాలోచనలు: ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ హామీ

కాంగ్రెస్ వాదుల ప్రధాన కర్తవ్యం కర్షకోద్ధరణమే అని హెచ్చరిక

ముజఫర్పూర్, ఏప్రిలు 2: నేటి సాయంకాలం, ఇక్కడ జరిగిన బీహారు రాష్ట్రీయ రాజకీయ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రధాని నెహ్రూ, "ఇటీవల ప్రపంచమంతటా జరిగినవిప్లవ పరిణామాల ప్రభావం యూరపు, ఆసియాలకు కూడా సోకింది. ప్రజలు ఈమార్పుల తత్వాన్ని గుర్తించి తదనుగుణంగా మారాలి. పైకి రావడానికి మార్గాంతరం లేదు" అన్నారు.

పండిట్ నెహ్రూ వచ్చిన వార్త పొక్కగానే రామదయాలునగరు వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా కూడసాగారు. దాదాపు అయిదు లక్షలమంది ప్రజలు పెండాలునూ, పరిసరాలనూ, కమ్ముకొన్నారు. ఈ తొక్కిడిమూలంగా విలేఖరులు పెండాలు ప్రవేశించలేక పోయినారు. ద్వారాలన్నీ మూయబడ్డవి. విలేఖరులు ఉపన్యాసాలు వినడానికి లౌడుస్పీకరుపై ఆధారపడవలసివచ్చింది. డా. రాజేంద్రప్రసాదు లోపలికి పోవడం అసాధ్యమై; ఆయన బయటనే ఉండి పోయినారు.

నెహ్రూ ప్రసంగిస్తూండగా లౌడుస్పీకర్లు నాలుగుమార్లు ఆయన ప్రసంగానికి అంతరాయాలు కల్పించినవి. దానిపై నెహ్రూకు కోపంవచ్చి లౌడుస్పీకర్ల ఏర్పాటు చేసిన కంపెనీని నిందించారు. చివరకు ఒకేసారిగా అనేక లౌడుస్పీకర్లు పని చెయ్యకపోవడం వల్ల పండిట్ నెహ్రూ అకస్మికంగా తన ప్రసంగం విరమించవలసి వచ్చింది.

తన ప్రసంగంలో నెహ్రూ ఇలా చెప్పారు: "నేను వెళుతున్న లండను సమావేశం యొక్క పర్యవసానం ఎలా ఉండేదీ చెప్పలేను. కాని భారత స్వతంత్ర ప్రతిపత్తికి మాత్రం ఎటువంటి విఘ్నము కలుగనివ్వము. ఇండియా స్వతంత్ర ప్రతిపత్తికి భంగం లేనివిధంగా కామన్వెల్తు స్వరూపం మారవచ్చు, మారక పోవచ్చు. సమావేశంలో ఏమి జరగబోయేదీ ముందుగా చెప్పడం సాధ్యంకాదు."

ఇదివరకే అంతా నిర్ణయమై పోయినట్లు వెలువడే పత్రికావార్తలను నెహ్రూ ఖండించారు. ఆయన, కాంగ్రెసుయొక్క ప్రధాన కర్తవ్యం కర్షకులను ఉద్ధరించడమని కాంగ్రెసువాదులకు జ్ఞప్తిచేస్తూ, వారికి చేసిన వాగ్దానాలు పాలించ వలెనన్నారు. జమీందారీల రద్దుకు తాత్కాలికంగా కొన్ని అవాంతరాలున్నప్పటికీ, వీటిని శీఘ్రమే తొలగించి ఈ విషయంలో కూడా కాంగ్రెసు తన కర్తవ్యాన్ని నెరవేర్చుకొంటుందని ఆశ వెలిబుచ్చారు. గాంధీజీ ఆదర్శమైన "రామ రాజ్యం" కొరకు కాంగ్రెసువాదులు అనవరత కృషి సలపాలని నెహ్రూ హెచ్చరించారు.

మామూలు జవహర్లాల్‌గానే జ్ఞాపకం ఉంచుకోండి

"మీ ప్రేమవాత్సల్యాలు నాకు అనేక గౌరవాన్నిదివరకే ఇచ్చినవి. నాకు ఈ ప్రజల ప్రేమ వాత్సల్యములే అమూల్యములు. నన్ను జ్ఞాపకం చేసుకొన్నప్పుడెల్లా భారతప్రధానిగాగాక మామూలు జవహర్లాల్‌గానే జ్ఞాపకం చేసుకోండి" అని పండిట్ నెహ్రూ బీహారు ప్రజలను కోరాడు.

రాష్ట్రీయులు తగాదాపడుట భావ్యము కాదనీ, రాష్ట్రీయ స్వయంసేవకుల, కమ్యూనిస్టుల నినాదములకు మోసపోవలదనీ హెచ్చరించెను. సంఘనిషేధం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని నిషేధించిన తరువాత రాష్ట్రీయత్వము అలవరుస్తున్నవని ఆయన విచారించెను. రాష్ట్ర పరిహద్దుల గురించి, సంస్థానముల సమ్మేళనమును గురించి అనవసరపు వాదులు పెరుగుచున్నవనెను. నాది సంయుక్త రాష్ట్రము. అయినా రెండు మూడుజిల్లాలు నా రాష్ట్రంనుండి విడిపోవలయునంటే నాకెట్టి అభ్యంతరములేదు. కావలసినది భారతదేశ ఐక్యతను మాత్రము గుర్తించుకొనుట అని ఆయన చెప్పెను. కమ్యూనిస్టులబోధను గురించి హెచ్చరించుచూ, కమ్యూనిజమునొక్క ప్రాథమిక సిద్ధాంతములను గురించి తనకెట్టి అభ్యంతరములేదనీ, అయితే భారతదేశమునందలి కమ్యూనిస్టులు అసలు సిద్ధాంతములను గ్రహించని విధ్వంసక విధానమును బోధించుచున్నారని తెలిపెను. కమ్యూనిస్టులు చాల అభ్యంతరకరమైన విధానమును అవలంబించుచున్నారు. కార్మికుల శ్రేయస్సు కోరుచున్నామనుచు వారికి హానిచేయుచున్నారు. ఏదైనా ఒక విదేశ రాజ్యతాత్త్వికుల ప్రకారము కమ్యూనిస్టులు ప్రవర్తించుచున్నారేమో తెలియదు కాని, వారి చర్యలుమాత్రము, క్రొత్తగా అవతరించిన స్వతంత్ర భారతమును బలహీనమొనర్చుటకు తోడ్పడుచున్నవి" అని పండిత నెహ్రూ ఉద్ఘాటించెను.

జమీందారీ విధాన రద్దునకు కాంగ్రెస్ కట్టుబడియున్నదనీ, కొన్ని చట్టబద్ధమైన చిక్కులవల్ల ఆలస్యమైనదనీ అయితే త్వరలో అవి తొలగి, జమీందారీ విధానము రద్దు అగునని తెలిపెను. కాంగ్రెసుయొక్క బలము ప్రధానముగా కర్షకుల బలమేననీ, వారి అండ తాను నిలిచి వారికిచ్చిన వాగ్దానములను నిర్వర్తించక తప్పదనెను.

"బాపూజీ జీవించియున్నప్పుడు, మన లోపము లన్నిటినీ సరిదిద్ది విజయములను సాధించెను. మనము! నెనుక అడుగువేసినప్పుడెల్లా ఆయన మనకు ధైర్యము నిచ్చి ముందుకు నడుపుచుండెడివాడు. కాబట్టి ఆయన మనకు నేర్పినదానిని ఆధారము చేసికొని నేటి పరిస్థితుల కనుగుణముగా వ్యవహరింపవలెను. కాంగ్రెసు వాదులు ప్రపంచములో జరుగుచున్న సంఘటనలను తెలిసికొని అర్థము చేసికొనుచుండవలెను. లేనిచో మనమెక్కడున్నామో అక్కడే నిలచిపోగలము. పశ్చాత్తాపము మనము చేసినది, నేర్చుకొనినది ఇప్పుడు నిరుపయోగము." అని ఆయన చెప్పెను. "కాంగ్రెసువాదు లెవరైనా తప్పిదము చేసిన వారిని తగినట్లుగా మందలించవలెను. గాని వారిపైన కుచ్చితముగా దుష్ప్రచారము చేయకూడదు. అనేక కష్టములకోర్చి 30 సం॥ములు కాంగ్రెసువాదులైన మనము కలిసి పనిచేసితిమి. మనలో ఏమిలోపములున్నా వాటికి లోబడకుండ కాంగ్రెసును బలపరచి, మనల నెదుర్కొన్న సమస్యలను పరిష్కరించగలమని నా విశ్వాసము. కాంగ్రెసు ఒక్కటే దేశమునందు అన్నివర్గములవారిని సమన్వయపరచి సంఘటితపరచగల సంస్థ. కాంగ్రెసు కనుక కూలిపోయిన, మరి వచ్చే పదిహేను సం॥ల లోగా దానిస్థానము నాక్రమించగల సంస్థ వేరొకటిలేదు.

సమావేశ ప్రారంభం

ముజఫర్‌పూరు, ఏప్రిలు 2: ఇక్కడ గండకనదీకి తీరాన రామదయాళునగరులో, బీహారు ప్రధాని శ్రీకృష్ణసింహ జాతీయ జెండా ఎగరవేయడంతో బీహారు రాష్ట్రీ రాజకీయ సమావేశం ప్రారంభమయింది. సభకు మూడువేలమంది రాష్ట్ర, జిల్లా సభ్యులున్నా, అనేక వేలమంది ప్రేక్షకులున్నా స్త్రీలు గైర్హాజర్నూ, అనేకులు లోనూ వచ్చేశారు.

సమావేశం ఆదిలోనే మహాత్మాగాంధీ, సరోజినీనాయుడు, తదితర నాయకులు, స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలర్పించిన అసంఖ్యాకుల మరణాలకు సంతాప తీర్మానం చేయబడింది.

ఆహ్వానసంఘాధ్యక్షుడు సభికులకు స్వాగతం చెబుతూ మహాత్మాజీ మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చి ఆయనవారసుడైన నెహ్రూ నాయకత్వాన్ని కొనియాడాడు; స్వాతంత్ర్య హక్కుకన్న స్వాతంత్ర్య బాధ్యతలు భారమైనవన్నాడు.

అధ్యక్షోపన్యాసం

బీహారు ప్రధాని డా. శ్రీ కృష్ణసింహ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రపంచ నాగరికత నిర్మూలనం కావడానికి సిద్ధంగా ఉన్నదనీ, గాంధీజీ చూపిన ప్రేమ, న్యాయమార్గమే ప్రపంచానికి శరణ్యమనీ, గాంధీజీ సిద్ధాంతాల ప్రకారం అందరికీ సమానావకాశాలు గల, నాయకుడెవరూ లేని, ప్రజాస్వామిక వ్యవస్థ దేశంలో నెలకొల్పడానికి జరుగుతున్న కృషిలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలనీ, వ్యవసాయములు లాభాలే ప్రధానంగా పెట్టుకోరాదనీ పారిశ్రామిక ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదనీ, గ్రామాలలో తగిన ఏర్పాట్లు జరిగి సత్వర ఆహారోత్పత్తి జరగాలనీ, పునర్నిర్మాణానికి దేశంలో స్వతంత్ర, బలమైన ప్రభుత్వమూ అవసరమనీ, ఏవిధంగానైనా అధికారం హస్తగతం చేసుకోజూస్తున్న కమ్యూనిస్టుల అబలం ప్రభుత్వం సాగనివ్వదనీ, ప్రజా నిష్పక్షపాతంగా చిత్తశుద్ధితో దేశ పునర్నిర్మాణ కృషి సాగించటానికి కాంగ్రెస్ తోడ్పడాలనీ, రాజకీయ చైతన్యం హెచ్చాలనీ, బాధ్యతగల నాయకుల సహాయపడాలనీ, వారు విద్వత్వము శ్రేయోత్సాహాలతో పనిచేస్తేగాని జాతీయ పునర్నిర్మాణం సాధ్యం కాదనీ అన్నారు.

నెహ్రూ ఆగమనం

ముజఫర్పూరు, ఏప్రిలు 2: నేటి ఉదయం 11-20 గంటలకు విమానంపై భారత ప్రధాని జవహర్లాలు నెహ్రూ ఇక్కడికి చేరగా, బీహారు గవర్నరు ఎమ్. ఎస్. అణే, బీహారు ప్రధాని శ్రీకృష్ణసింహ, తదితర కాంగ్రెసు నాయకులు ఆయనకు విమాన కేంద్రంవద్ద స్వాగతం ఇచ్చారు. అసంఖ్యాక ప్రజలు విమానకేంద్రంలోకి చొచ్చుకొని లేకుండానే జొరబడి నెహ్రూను చుట్టుముట్టగా, ఆయన వారిని ఉత్సాహంలోనైనా క్రమప్రవర్తన విడనాడవద్దని మందలించి, స్వయంగా వారి మధ్యగా దారికల్పించి, జోంగాగ్రుల వినాశాలు తనిఖీచేసి కారులో సర్క్యూట్ భవనానికి వెళ్లారు.

మద్రాసు మంత్రివర్గ నిర్మాణంగురించి ఢిల్లీలో మంతనాలు ప్రారంభం

కాంగ్రెస్ కార్యదర్శితో శ్రీ కుమారస్వామి రాజా, భక్తవత్సలంగార్ల సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: మద్రాసు మంత్రివర్గ నిర్మాణము గురించి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో సలహాచేసే నిమిత్తం ప్రధానిగా ఎన్నిక అయిన శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా, ప్రస్తుత మంత్రివర్గంలో పబ్లిక్ వర్క్సు శాఖామంత్రిగా ఉన్న యం. భక్తవత్సలంగార్లు ఈరోజు మద్రాసునుండి ఇక్కడికి వచ్చినారు. వీరిరువురూ నేడు కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగార్ని కలుసుకున్నారు. రేపు కాంగ్రెస్ అధ్యక్షునితోనూ, ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్‌తోనూ సంప్రతించి ఏప్రిల్ 5వ తేదీ తిరిగి చెన్నపట్నం వెళ్తారు.

"వెనుకటి త్యాగాన్ని బట్టేగాక నేటి అవసరాలనుగమనించితోడ్పడాలి"

రాజకీయ బాధితులకు సహాయం: బీహార్ రాజకీయసభలో రాజెన్‌బాబు సూచనలు

ముజఫర్పూరు, ఏప్రిలు 2: నేడిక్కడ బీహారురాజకీయబాధితుల సమావేశంలో ప్రసంగిస్తూ డా. రాజేంద్రప్రసాదు, "రాజకీయబాధితులు తాముచేసిన త్యాగాలకు ప్రతిఫలం కోరినట్లయితే, దేశస్వాతంత్ర్యంకొరకు ప్రాణాలర్పించిన వారిపట్ల అపచారం చేసినట్లవుతుంది," అన్నారు.

జాతీయస్వాతంత్ర్య సమరంలో వివిధ దశలలో పాల్గొన్న రాజకీయ బాధితులను డా. ప్రసాదు మూడు తరగతులుగా విభజించారు:

(1) అహింసలో విశ్వాసంలేని విప్లవకారులు. వీరు కాంగ్రెసు మార్గాన్ని అనుసరించకున్న అవాచ్యమైన బాధలు పొంది అనేక సంవత్సరాలు అండమానులో నిర్బంధంలో ఉండి తమ ఆరోగ్యాన్ని చాలావరకు నాశనం చేసుకొన్నారు.

(2) గాంధీజీ ఆరంభించిన వివిధ ఉద్యమాలలో పాల్గొన్న అసంఖ్యాక కాంగ్రెసు వాదులు.

(3) బర్మాలో పోరాడి చాలా కష్టాలకు గురిఅయిన ఆజాద్ హింద్ సేన.

రెండు, మూడు తరగతులకు చెందిన రాజకీయ బాధితులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలవద్ద కొంత సహాయం పొందారు. మొదటి తరగతి వారికే విశేష సహాయం లభించవలసి ఉన్నది. ఏమంటే వారి ఆరోగ్యం పూర్తిగాపాడై పోయింది.

ఈసమావేశం ఒక సంఘాన్ని నెలకొల్పి సహాయం అవసరమైన రాజకీయ బాధితుల జాబితా, తయారు చేయించాలి. సహాయం, బాధితుల పూర్వత్యాగాలను బట్టేకాక, వారి ప్రస్తుత అవసరాలను బట్టి కూడా నిర్ణయించాలి. వారుతమ గర్వం నెరవేర్చి దేశమాతపై తమకు గల అభిమానాన్ని ప్రదర్శించారు. వారు ప్రతిఫలం అపేక్షించి త్యాగాలు చేయలేదు.

రాజకీయ బాధితులకు కూడా సహాయం ఇవ్వబడాలి. దైహికమానసిక బాధలకు గురిఅయినా మాతృదేశ విముక్తి కొరకు ప్రజలు దైన్యపు నష్టాలు దానికి వారు ప్రతిఫలం కోరక పోయినా, వారి త్యాగఫలితాన్ని అనుభవించేవారు వారి పట్ల తమబాధ్యత నిర్వర్తించ వలసి ఉన్నది. రాజకీయ బాధితులకు సహాయం చెయ్యడంలో గలభావం అదేనని రాజేంద్రబాబు చెప్పారు.

రాజకీయ బాధితులపట్ల శ్రద్ధచూపక పోవుట చాల విచారకరమైన సంగతని, సహాయముకొరకు ప్రభుత్వముమీద ఆశ పెట్టుకొనకూడదని, మహాత్ముడు ఆశించిన రామరాజ్యస్థాపనకు వారు కృషిచేయవలెననీ, బీహారు రాజకీయ బాధితుల సమితి అధ్యక్షత వహించిన మహామాయా ప్రసాద్ గారు తమ ఉపన్యాసమునందు తెలిపెను.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు మన్‌జూర్ అహమద్ అజాద్ ఉపన్యసించుచూ ప్రభుత్వము రాజకీయ బాధితులపట్ల ఏమీ పట్టించుకొనక పోవుటను గర్హించి దేశభక్తులను హింసించిన ఉద్యోగులు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత మరింత లాభము పొందుచున్నారనీ, రాజకీయ బాధితులనిప్రతి ష్ఠ కాలమునందున్న ట్లే యున్నదనెను.

సోవియట్ పత్రికల తీవ్ర విమర్శలు

మాస్కో, ఏప్రిల్ 2: "సోవియట్ రష్యాపై యుద్ధం చేయవలసిన అవసరం గురించి విన్‌స్టన్ చర్చిల్ అమెరికాలో విశ్రాంతి లేకుండా ప్రచారం చేస్తున్నాడు. కాని అమెరికాలోని అభ్యుదయ శక్తులు ఈయన ఆటంబాంబు విధానాన్ని తిరస్కరించారు" అని సోవియట్ పత్రికలన్నీ చర్చిల్ బోస్టన్ ప్రసంగంపై వ్యాఖ్యానంచేసినవి. అయితే ఇంతవరకూ సోవియట్ పత్రికలు చర్చిల్ ప్రసంగాన్నిమాత్రం ఇంతవరకూ ప్రకటించలేదు.

"భారతదేశం రోమను లిపిని అనుసరించాలి"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: భారతదేశం తన బహుముఖ విద్యా సమస్యలను సత్వరం పరిష్కరించుకొనుటకు రోమను లిపిని అనుసరించడం మంచిదని జఫరుల్లాఖాన్ అనే టర్కీ ప్రముఖుడు చెప్పెను. టర్కీలో నిరక్షరాస్యత కొద్ది కాలంలోనే అంతరించిపోవుటకు ముఖ్యకారణం టర్కీ ప్రభుత్వం రోమను లిపిని అనుసరించడమే అని ఆయన చెప్పారు.

తిరువాన్కూర్, కొచిన్ సంస్థానాలు సంయుక్తరాష్ట్రంగా ఏర్పడాలి

సమ్మేళన వివరాలను తయారుచేయడానికి ప్రత్యేక ఉపసంఘం: సంస్థానశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కొచిన్, తిరువాన్కూరు సంస్థానముల సంయుక్త రాష్ట్రము సత్వరము ఏర్పడవలెనని సూచించుచూ భారత ప్రభుత్వ సంస్థానశాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ ప్రకటనలో ఇటీవల సంస్థానశాఖ సలహాదారుడు వి. పి. మీనన్ సంస్థానాధిపలతోనూ ప్రజాప్రతినిధులతోనూ జరిపిన సంప్రతింపులను, ఉపప్రధాని సర్దార్ పటేల్‌కు నివేదించిన అంశములను వివరించింది. ఈ సంస్థానముల రెంటిలోనూ ఇటీవలనే వయోజన వోటింగ్ పద్ధతిపై ఎన్నికలు జరిగి శాసనసభలు ఏర్పడినవి. సంస్థాన మంత్రివర్గములు ఈ శాసనసభలకు బాధ్యతకలిగియున్నవి. కనుక ఈమంత్రివర్గముల ఏకగ్రీవాభిప్రాయమును ప్రజాభిప్రాయముగనె పరిగణింప వచ్చును.

ఈ సంస్థాన సమ్మేళనమునకు సంబంధించిన వివరములను తయారుచేయుటకు కొచ్చిన్ ప్రతినిధి, తిరువాన్కూరు ప్రతినిధి సంస్థానశాఖ ప్రతినిధికలసి ఒక సంఘం ఏర్పాటు చేయబడును. ఈసంఘానికి సంస్థానశాఖ ప్రతినిధి అధ్యక్షుడుగా ఉండును. ఈ సూచనలో పేర్లు త్వరలోనే ప్రకటింపబడును.

"హైదరాబాద్ పౌరులంతా తెలుగుభాష నేర్చుకోవాలి"

ఆచార్య వినోబాభావే ఉద్ఘాటన

హైదరాబాదు, ఏప్రిలు 2: నేడు ప్రార్థనానంతరం ప్రసంగిస్తూ ఆచార్య వినోబాభావే, హైదరాబాదు పట్టణంలోని వారు, హిందువులైనాసరే, ముస్లిములైనాసరే, ఏభాషమాట్లాడే వారైనా సరే విధిగా తెలుగుభాష నేర్చుకోవాలనీ, ఇక్కడి ప్రాంతీయభాష తెలుగు కనుక ఇక్కడి ప్రజలతో సంపర్కంకోసరం తెలుగుభాష నేర్చుకోవడం అవసరమనీ అన్నారు. తెలుగు, మహారాష్ట్రభాషలు సారస్వతంలోనూ, చరిత్రలోనూ సమృద్ధమైనవనీ, స్వాతంత్ర్యం వచ్చింది కనుక వాటి ప్రాముఖ్యం గుర్తించబడాలనీ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉర్దూ భాషలు శిక్షణ ఉండడం ప్రశంసనీయమేగాని సంస్థానంలో తెలుగువంటి స్థానికభాషలో అణచబడడం శోచనీయమనీ, ఉర్దూ సాహిత్య గ్రంథాలు స్థానికభాషలలోకి అనువదించబడి ఉండవలసినదనీ, ఇక్కడి ప్రజలు తమ మాతృభాషాభిమానం చేతనే సంస్థానాన్ని రద్దు చేయమని కోరుతున్నారనీ, ఇంగ్లీషు ద్వారా స్థానిక భాషలు నేర్చుకొనడం సాధ్యమైనప్పటికీ, హిందీ తెలుగు, హిందీ మహారాష్ట్రం నిఘంటువులు లేకపోవడం శోచనీయమనీ, దేశాని కంతటికీ రాష్ట్రభాష ఏకత్వం సాధించగలిగితే రాష్ట్రాలలోని ప్రజల ఐక్యతకు స్థానిక భాషలు ఉపకరించుతవనీ ఆచార్యజీ చెప్పారు.

దౌర్జన్యాన్ని ఎదుర్కొనడానికి మార్గం

హైదరాబాద్, ఏప్రిల్ 1: ఆచార్య వినోబాభావేగారు నేటిసాయంకాలం ప్రార్థనానంతర సమావేశంలో ప్రసంగించుచు, ఒకవ్యక్తి దౌర్జన్యంగా దుష్టముగా ప్రవర్తించుచున్నప్పుడు అతనిని ప్రేమద్వారా జయించుట ఎట్లు సాధ్యమగును? అని అనేకమంది తనను ప్రశ్నించుచున్నారనిరి. వినోబాభావే గారు యిందుకు మాతృప్రేమను తార్కాణంగా చూపిరి. "పిల్లలు మనమాట వినకుండా, ఎదిరించి పోతున్నప్పటికీ తల్లి వారిని ప్రేమిస్తూనే ఉంటుంది. ఎప్పుడో ఒకప్పుడు వారు తమతప్పులను గ్రహించి పశ్చాత్తాపపడి తనను ప్రేమించగలరనేఆశతో తల్లి వారిని ప్రేమిస్తుంది." అని వినోబాభావే అనిరి.

"కత్తిబలంమీదే ఆధారపడిన వాడికి, ఎదుటివాడు తనతో సమానంకాకపోతే అసలు లెక్క లేదు. అట్లా కాకపోయినప్పుడు ఎదటివాడిని జయించటానికి తన కత్తిబలాన్ని పూర్తిగా ఉపయోగించటానికి ప్రయత్నించుతాడు. ఆ విధంగానే, ప్రేమే అన్నిటినీ జయించగలదని నమ్మేవాడు, తనఎదుటివారిని జయించటానికి యింకా ఎక్కువ ప్రేమించటానికి ప్రయత్నించవలెను. ఇది తప్పకుండా సాధ్యం. కొంతమంది మహనీయులు ఈ విధంగా ప్రవర్తించారు. శతృత్వమును శతృత్వముచే జయించలేము. ప్రేమే జయించును. అని బుద్ధుడు చెప్పియుండెను."

అమెరికా పర్యటన

విన్‌స్టన్ చర్చిల్ సంతృప్తి

న్యూయార్కు, ఏప్రిల్ 2: "సోవియట్ ప్రజలతో స్నేహంగా ఉండాలనే వాంఛ పశ్చిమ రాజ్యాలకు గాఢంగా ఉంది. కాని మనం వారి దరిచేరలేకుండా ఉన్నాం. యుద్ధకాలంలోని మిత్రులు ప్రస్తుతంవారి ప్రభుత్వం వారిని ఉంచిన తప్పు స్థితిలో పడిపోయినారే అని తెల్సుకున్నప్పుడెల్లా విచారం కల్గుతుంది" అని బ్రిటిష్ మాజీ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ నేడు స్వదేశానికి తిరిగి వెళ్ళేముందు పత్రికావిలేకరులతో సంభాషిస్తూ ప్రకటించారు.

రష్యను ప్రభుత్వం తమ సరిహద్దులను తెంచి, ఇతర దేశీయులు తమ దేశంలోకి తమ దేశీయులు ఇతరదేశాల్లోకి పోవడానికి వీలుకల్గించే టట్లయితే బ్రహ్మాండమైన మార్పు రాగలదని చర్చిల్ అన్నాడు. అమెరికా ఆయుధాలతో తయారుగా ఉండే లేదని ప్రాన్సులో కల్పిస్తున్న ఆందోళనను గురించి తాను ఏమీ చెప్పలేననీ కాని యూరపు ప్రజలందరూ ఆందోళన చెందడానికి కారణాలు లేకపోలేదనీ చర్చిల్ అన్నాడు. బోస్టన్ ప్రసంగంలో "క్రెమ్లిన్‌లోని పదమూర్గురు" అని ప్రస్తావించారు. వారెవరూ పేర్లు చెప్తారా అని విలేఖరు లడగ్గా, తాను చాలాసార్లు ఆ ప్రకటన చేసినాననీ, కాని పత్రికలు పదముగ్గురు అని సవరించెనని అది సముచితమైన సంఖ్య అని చెప్పి వారిలో స్టాలిన్ ఒకడని తాను విశ్వసిస్తున్నానని చర్చిల్ సమాధానమిచ్చారు.

మన్యహరా ఒడంబడిక గురించి తనకేమీ సమాచారం తెలియదనీ, పసిఫిక్ ఒడంబడిక గురించి విచారించాల్సిందే గాని ఉన్న శక్తిని ప్రపంచం అంతటా వెదజల్లరాదనీ హెచ్చరించారు. తనకుఅమెరికాలో గొప్ప సత్కారం జరిగిందని తాను అమెరికా తిరిగి రాగలనని ఆశిస్తున్నాననీ చెప్పారు. అప్పుడప్పుడు మృష్టాన్న భోజనం లభిస్తే బాగానే ఉంటుందన్నారు.

తాను ధరించిన దుస్తులపై వ్యాఖ్యానిస్తూ తానా దుస్తుల్లో క్రెమ్లిన్‌లోకి వెళ్ళానని వారి కిది అంతగా నచ్చలేదనీ, ప్రజాస్వామ్యాన్ని హద్దులేకుండా తీసుకుపోవడంగా ఉందని వారభిప్రాయ పడినారని చెప్పారు.

ఇంగ్లండ్‌లో ఎన్నికలు వస్తున్నాయా అని ప్రశ్నిస్తే నవ్వి మీరు వెళ్లి హెర్బర్ట్ మారిసన్‌ను అడగాల్సి ఉంది. అయినా ఒక సంవత్సరం కంటే ఎక్కువ వ్యవధి ఉండరాదుగదా." అని మాజీప్రధాని చెప్పారు.

విదేశీ బైసికిళ్లపై దిగుమతి సుంకాల హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: బైసికిళ్లు బైసికిళ్ళ సామానుపై ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకాన్ని హెచ్చుచేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. బ్రిటిష్ తయారీ సామగ్రిపై ఇప్పుడు నూటికి 25 ఉంటున్నది. ఇది ఇంకమీదట నూటికి 60 అవుతుంది. అలాగే బ్రిటన్‌లో గాక ఇతరత్ర తయారైన సామానుపై ఇప్పుడున్న నూటికి 36 వంతులు నూటికి 75 వంతులకు పెంచబడింది.

బళ్లారి కలెక్టరు ఇ. సి. అలార్డిస్. ఐ. సి. యస్. మార్చి 28 నుండి 3 వారములు శలవొసగబడిరి.

శ్రీ యం. కృష్ణమూర్తి నాయుడు నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగ పనిచేయుదురు.

ట్రూమన్ స్టాలిన్ సమావేశావశ్యకత

అమెరికన్ కాంగ్రెస్ సభ్యుల సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 2: అధ్యక్షుడు ట్రూమన్ ప్రధానమంత్రి స్టాలిన్‌ను కలుసుకోవాలని కొందరు అమెరికను కాంగ్రెస్ సభ్యులు సూచించినట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధుల సభలో డెమొక్రాటిక్ పక్షసభ్యుడు అయిన మైక్ మాన్స్‌ఫీల్డు "ట్రూమన్ స్టాలిన్‌ను కలుసుకోవాలనే ఈ సూచన అంతటి చెడ్డది గాదను కుంటాను. వివాదాస్పదమై, ఇంతవరకూ సమాధానం కుదరకుండా ఉండిపోయిన విషయాలను చర్చించి పరిష్కారం సాధించడానికి చేయవలసిన ప్రయత్నాన్ని చేయడం మంచిది."అనిఅన్నారు.

బొంబాయి, ఏప్రిలు 2: ప్రఖ్యాత సినిమానటుడు చంద్రమోహన్ నేటి ఉదయం సుందెబ్బతో చనిపోయినాడు. ఆయన వయసు 44.

"చైనా పతనానికి కమ్యూనిస్టుల దాడి కారణం కాదు"

చర్చిలు ప్రసంగంపై లండను టైమ్సు వ్యాఖ్య

లండను, ఏప్రిలు 2: నుడువారంనాడు బోస్టనులో చర్చిలుచేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ నేడు లండను టైమ్సు పత్రిక ఇలా చెప్పింది:

"రష్యా నాయకులు మానవ సహజ దౌర్బల్యాన్నీ, విభేదాలనూ తృణీకరించి తమ వైరిని కొనసాగించడం రష్యా దౌర్భాగ్యం. రష్యను నాయకులు సామాన్య ప్రజలలో కలిగించిన విశ్వాసాన్ని కలిగించలేకపోవడం పశ్చిమ రాజ్యాల దౌర్భాగ్యం.

"చర్చిలు చేసిన ప్రపంచ సింహావలోకనంలో ఒక లోపమేమంటే రష్యా ప్రకృతినీ, కమ్యూనిస్టు సిద్ధాంతాలనూ హీనపరచడం. కమ్యూనిస్టుల దాడివల్లా, కుట్రలవల్లా చైనా పతనమయిందని ఆయన చెప్పినమాట నిజంకాదు. పూర్వప్రభుత్వం సక్రమ పరిపాలన సాగించలేక, కర్షకులకు సరి అయిన జీవనోపాధి కలిగించలేక, అనేక ఏళ్లపాటు యుద్ధాలుసాగించి అరాచకం పెంచడంవల్ల ప్రజలు ఆశలు నశించి, ఉన్నత జీవితానికి మావో సేటూంగు విధానమే శరణ్యమని ప్రజలు నమ్మారు."

సమితి చైనాప్రతినిధి వర్గనాయకుడు

నాన్‌కింగ్, ఏప్రెల్ 1: వాషింగ్టన్‌లో చైనారాయబారిగా ఉన్న వెల్లింగ్టన్ కూ, ఐక్యరాజ్యసమితి చైనా వర్గ నాయకుడుగా నియమింపబడెను.

పటేల్ నెహ్రూలపేరఢిల్లీ బొంబైల్లోక్రీడారంగాలు

న్యూఢిల్లీ, ఏప్రియల్ 2: ఇండియా నేషనల్ స్పోర్ట్సు క్లబ్ తాలూకు అడ్‌హాక్ కమిటీ సమావేశం, యీరోజు, ఆరోగ్యశాఖామంత్రి రాజకుమారి అమృతకర్ అధ్యక్షతను ప్రసత్వ భవనంలో జరిగింది.

50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, నెహ్రూ పేర ఢిల్లీలోనూ, పటేలుపేర బొంబాయిలోనూ క్రీడారంగాలు నిర్మించాలనే విషయాన్ని ఈ కమిటీ చర్చించారు. పటేలుకూడా సమావేశంలో పాల్గొన్నారు. నెహ్రూ సందేశం పంపేరు.

"మద్రాసు, కలకత్తా, మొదలైన పెద్ద పట్నాలన్నిటిలోనూ, క్రీడారంగాలను నిర్మించవలసిన అవసరం వుంది. ఆరంభంగా ఢిల్లీ, బొంబాయిలలో నెలకొల్పటం అభిలషణీయమే. ఇందుకు ప్రజలనుంచి ప్రోత్సాహం తప్పకుండా వస్తుందని నమ్ముతున్నాను.

ఢిల్లీలో, నెహ్రూ పేరుమీద నిర్మింపబడే క్రీడారంగానికిఅనుబంధంగా పార్కు కూడా వుంటుంది. బొంబాయిలో నిర్మింపబడేదానికి 'పటేల్ ఒలింపిక్ స్టేడియం' అనిపేరు పెడతారట. ఈ ప్రణాళికను ఎ. యస్. డిమెల్లో తయారు చేశారు.

ఢిల్లీ స్టేడియంకు 30 లక్షలూ బొంబాయి దానికి 20 లక్షలూ అంచనా వేయబడ్డవి.

ప్రధాని నెహ్రూ

లక్నో, ఏప్రిల్ 2: భారత ప్రధాని నెహ్రూ వృక్షశాస్త్ర కళాశాలభవన శంకుస్థాపన జరుపుటకు రేపు లక్నోకు వస్తున్నారు. యు. పి. కాంగ్రెస్ కమిటీ సభలో ఉపన్యసిస్తారు.

మదనపల్లి గౌరవ మాజిస్ట్రేటు

మదనపల్లి, ఏప్రిల్ 1: (ఆంధ్రరాష్ట్ర మహిళామండలి ఉపాధ్యక్షురాలు మ. మదనపల్లి మహిళామండలి అధ్యక్షురాలు అగు శ్రీమతి కె. సుందరీబాయిగారు మదనపల్లిలో గౌరవ మాజిస్ట్రేటుగా నియమింపబడిరి.

"జనవాక్య నిర్ధారణలేకుండా చంద్రనగరును ఇండియాతో కలపాలి"

చంద్రనగరు, ఏప్రిలు 2: జనవాక్య నిర్ధారణ తేదీ నిర్ణయానికిగాను నేటిరాత్రి ఇక్కడ సమావేశమైన చంద్రనగరు మునిసిపలు (శాసన) సభవారు, చంద్రనగరును జనవాక్యనిర్ధారణ లేకుండానే ఇండియాతో చేర్చాలని ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలను హెచ్చరించుచూ తీర్మానించి, ఫ్రెంచి దీనికి సమ్మతించనిపక్షంలో 1949 జూను 19 న జనవాక్యనిర్ధారణ జరపాలన్నారు.

తాత్కాలిక ఫ్రెంచి ఇండియా కమిషనరు కామ్మిస్ సభను ఆరంభించుచూ, 1948 జూను 8 న ఫ్రెంచి పార్లమెంటు ప్రకటించినట్లు ప్రజాభిప్రాయం కొనడం గడమే ఫ్రెంచి ప్రభుత్వాశయమనీ, దక్షిణఇండియా ఫ్రెంచి వలసలతోబాటు చంద్రనగరులోకూడా 1949 డిసెంబరు 11 న జనవాక్యనిర్ధారణజరిగితే బాగుంటుందనీ, ఇక్కడిప్రజలు ఇండియాతో చేరదలిస్తే ఫ్రెంచిప్రభుత్వం ఒడంబడిక చేసుకొని చంద్రనగరును ఇండియాయూనియనుకు ఇచ్చివేస్తుందనీ చెప్పారు.

హిందూ స్మృతి సవరణ

"హిందూ కుటుంబ స్త్రీలు సర్వస్వతంత్రులు?"

పార్లమెంట్‌లో మహమ్మదీయ సభ్యుని అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రియల్ 2—హిందూ స్మృతిసవరణబిల్లుపై అధివేశనాసనసభలో తిరిగి నేడు చర్చలు ప్రారంభమైనవి.

చర్చ ప్రారంభంకాకటంలోనే "ఈ బిల్లుమీద చర్చలు ఇంకా ఎందాకా కొనసాగుతై. ప్రస్తుత సమావేశాలలో మరో రోజు యీ బిల్లుకు అవకాశం ఇస్తారా?" అని మహావీర్ త్యాగీ ప్రశ్నించారు. తిరిగి వంత ముందుగా తెలియపర్చక పోతే, ...

...సాశ్యస్వపం. ... ఆపన సౌఖ్యమునేదానికి ... భార్యాభర్తల మధ్య ... అభిప్రాయ భేదాలు, అంతులో ఒకరు కోరకు ... విడాకులద్వారా తెగతెంపులు చేసుకుని విముక్తి పొందవలసినంత దిరిగా ఉండదు. అప్పటికి కొంతకాలం ... విముఖంగావున్నా ... వాళ్ళల్లో వాళ్ళే సర్దుకొని ... అన్యోన్యంగా బ్రతుకుతారు. తొందరపడి ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుని యీ శాసనా లేమిటికి?

మా ముస్లిములలో వున్న ఈ విడాకుల పద్ధతి చూస్తే, చాలా అభ్యాసంగా వుంది. ఇంకా మాలో 'పరదా' పద్ధతి ఒకటివుంది మొగాళ్ళని ఇంకా కొంతం అదుపులో వుంచుతోంది, విడాకుల కోసం పరిగెత్తకుండా ('పరదా' అంటే స్త్రీ ...)

...

శంగా, బిల్లునంతా ఇలా యింకా ఎంతా కా యీ విమర్శ? ఇప్పటికే మీ రు రోజంతా మాట్లాడారు. ఇక అవకాశం ఇవ్వటానికి వీల్లేదు మీరు ఒక 15 నిమిషాల్లో ముగించాలి.

నజీరుద్దీన్: చిత్తం; తమఆజ్ఞ ప్రకారం అలాగే చేస్తాను. — అసలు న్యాయశాఖామంత్రి యీ బిల్లును ప్రజలకు అందజేసి ప్రజాభిప్రాయాన్ని ఎందుకు తెలుసుకోరండీ?— బెంగాలీయుల అభిప్రాయం ఈ విషయంలో విస్పష్టంగా తేలిపోయింది. బెంగాల్ ఈ బిల్లును అభిలషించటం లేదనవచ్చును.

"పైగా యీ భారతదేశం ఒక మహా ఖండం. ఇందులో ఆయా రాష్ట్రాల ఆచార నియమాలు చాలా వైవిధ్యంగా వున్నయ్. సుదీర్ఘమైన ఆలోచనా, సునిశితమైన జాగరూకతలేకుండా, భారత సంస్కృతిలోవున్న ఈ వైవిధ్య సంపదను ఇలా ఒకసారిగా కూనీచేసి సమ్మెటానికి పూనుకోవటం చాలా అసూయిత్వం".

సుదీర్ఘమైన తనవిమర్శను ముగించుతూ నజీరుద్దీన్ ప్రభుత్వాన్ని ఇలా హెచ్చరించారు: "తిరిగి మర్నా హెచ్చరిస్తున్నాను. నామాటవిని యీబిల్లును ప్రజాభిప్రాయం నిమిత్తం తిరిగి ప్రకటించండి".

...

రిపబ్లికన్ ప్రభుత్వ పునరుద్ధరణ జరిగినప్పుడే చర్చలసఫలత

బటేవియాసభలో పాల్గొనుటకు రిపబ్లికన్ల సమ్మతి: మధ్యవర్తి సంఘాధ్యక్షునికి లేఖ

బటేవియా, ఏప్రిల్ 2: డచ్ ప్రతినిధులతో హేగ్ సమావేశం గురించి ప్రాథమిక చర్చలు జరపడానికి, ఆచర్చలు జోగ్యకర్తాలో రిపబ్లికన్ ప్రభుత్వ పునరుద్ధరణకు తీసుకొనవలసిన ప్రత్యక్ష చర్యలను సంబంధించి ఉంటే, ఇండోనేషియా రిపబ్లికన్లు సమ్మతించారు.

రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు డా॥ మహమ్మద్ రోయిమ్ సమితి ముఖ్యాధికారి సంఘాధ్యక్షునికి తన జవాబులో ...

...

భద్రతాసంఘంలోకి అందజేసిన నివేదికలో రిపబ్లికన్ ప్రభుత్వ పునరుద్ధరణ ఎంత అవసరమో ఉద్ఘాటించి వున్నారు; మండలి చర్చలలోకూడా చాలామంది సభ్యులు దీని ప్రాధాన్యాన్ని ఉద్ఘాటించారు. అందుచేత నాయకులు ఫలప్రదం కావలెనంటే రిపబ్లికన్ ప్రభుత్వ పునరుద్ధరణ అవశ్యం జరగాలి."

జయప్రకాశనారాయణ స్థితి

పాట్నా, ఏప్రిలు 2: నిన్న డాల్టన్‌గంజికి 16 మైళ్ల దూరంలో కారు ప్రమాదానికి గురిఅయిన సోషలిస్టు నాయకుడు జయప్రకాశనారాయణ నేడు ఉదయం పాట్నా ఆస్పత్రికి చేర్చబడి అక్కడ కోలుకొంటున్నారు.

అఖిలభారత కార్మికమహాసభ ప్రారంభోత్సవం

కలకత్తా, ఏప్రిల్ 2: అఖిల భారత కార్మిక మహాసభ కలకత్తాలో ఏప్రిల్ 29, 30, మే 1 తేదీలలో ప్రొఫెసర్ కె. టి. షా గారి అధ్యక్షత క్రింద జరుగనున్నది. స్వామి సహజానంద సరస్వతి గారు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికకు విదేశాంగమంత్రుల ఆమోదం

వాషింగ్టన్, ఏప్రిల్ 2: ఉత్తర అట్లాంటిక్ విదేశాంగ మంత్రులు నేడు లాంఛనంగా, ఎలాంటి మార్పులూ చేయకనే ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక పాఠాన్ని ఆమోదించారు.

విదేశాంగమంత్రులు, వాషింగ్టన్ ...

...

ఇతర ప్రతినిధులుగాని ఉండవచ్చును. ఒప్పందము అమలులోకి రాగానే రక్షణ కమిటీని ఏర్పాటుచేయుటకుగాను కౌన్సిలు సమావేశమగును." ఒప్పందమునకు అంగీకరించిన మొదటి ఏకరాజ్యాలు స్వాగత చినగాని ఒప్పందము అమలులోకి రాదని స్టేటు శాఖవారు తెలిపిరి.

బల్గేరియా, హంగరీ, రుమేనియాలపై అమెరికా ఆరోపణ

...

శ్రీశైలమునకు ఘాట్‌రోడ్డు

చెన్నపట్నం, ఏప్రిల్ 2: మదరాసు ప్రభుత్వ మంత్రులు శ్రీయుతులు మాధవ మేనన్, సీతారామరెడ్డిగార్లు శ్రీశైల యాత్రచేసివచ్చిన యనంతరము అచ్చటి అడవులలోని సంపదను వినియోగం చేయు మార్గమును, దుర్గమమైన ఆ అరణ్యముల గుండా యాత్రికులకు రస్తా మొదలగు సౌకర్యములు కలిగించు విధానములను ఆలోచించిరి. అటవీశాఖామంత్రి మాధవ మేనన్ గారు శ్రీశైలం అడవుల నుంచి కలప మున్నగు అటవీ సంపదను బయటకు తెచ్చుటకు ఒక ఘాట్‌రోడ్డు వేసి నచో అడవుల సంపద సద్వినియోగము గుటయే గాక యాత్రికులకు రస్తా సౌకర్యము కూడ కలుగగలదని మొన్న బడ్జెటు చర్చ సందర్భములో అటవీ శాఖా ఖర్చును గూర్చి చెప్పిరి. వారు డిపార్టుమెంటు వారిని ఈ సంబంధమున అంచనాలను తయారు చేయ ...

...

కరకు సుమారు 10 మైళ్లు ఘాట్‌రోడ్డు వేయుటకు మూడు నాలుగు లక్షలు వ్యయమగునని అంచనాలు వేయబడెను. కాని ప్రస్తుతపు పరిస్థితులనుబట్టి యీ రోడ్డుకు 5 లక్షలు ఖర్చగుననియు రోడ్డు వేయుటకు రెండేండ్లు పట్టుననియు యేటా 80 వేల మొదలు లక్ష రూపాయల వరకు అడవులనుంచి లాభము రాగలదనియు యింజనీర్లు తమ అంచనాలలో తెలియజేసినట్లు తెలియవచ్చుచున్నది. ఈ పనులు త్వరలో అమలు జరుపుటకు యత్నములు జరుగునని ఊహింపబడుచున్నది.

సిరియా పార్లమెంటు రద్దు

డమాస్కసు, ఏప్రిలు 2: బుధవారం నాడు బలాత్కారంగా సిరియా ఆధిపత్యం సంపాదించిన సేనా నాయకుడు కర్నలు హుస్నీ జాయిమ్ నిన్న రాత్రి సిరియా పార్లమెంటును రద్దుచేసి పరిపాలన హస్తగతం చేసుకున్నాడు. పార్లమెంటు సభ్యులు నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు ...

...

కర్నలు జాయిమ్ పార్లమెంటు అధ్యక్షుడికి లేఖవ్రాస్తూ, ప్రస్తుత పార్లమెంటు ప్రజల కోరికలకు ప్రాతినిధ్యం వహించటం లేదనీ, అక్రమ ఎన్నికల ద్వారా ఇది ఏర్పాటయిందనీ, ప్రభుత్వవర్గాల చేతిలో కీలుబొమ్మగా ఉన్నదనీ కనుక ఉన్నత యుద్ధమండలి దీనిని రద్దు చేస్తున్నదని అన్నాడు.

నూతన రాజ్యాంగం ఏర్పడగానే ఎన్నికలు ఏర్పాట్లు జరుగుతవి.

సిరియా అధ్యక్షుడు షుక్రీ జేపల్ కావాత్లీని సాయుధ వాహనంలో డమాస్కసు వీధుల గుండా సిరియా ఎవాతిలోనికి పోల్చుకుని తీసుకొని పోయినట్లు రేడియో తెలిపింది.

నేడు ప్రత్యేక విమానంపై డమాస్కసు చేరిన ఇరాకు కార్మికమంత్రి అలన్ బాగన్ కర్నలు జాయిమ్‌తో గంటసేపు సంభాషించాడు.

బనగానపల్లి, పుదుక్కోట సంస్థాన ఉద్యోగులు

మదరాసు ప్రభుత్వ కొత్త నియమములు

మదరాసు, ఏప్రిల్ 2: బనగానపల్లి, పుదుక్కోట సంస్థాన ఉద్యోగులను మదరాసు ప్రభుత్వ ఉద్యోగములోనికి తీసుకొనుటకు కొన్ని నియమములను ప్రభుత్వము ప్రకటించినది.

(1) మదరాసు ఉద్యోగమునకు వుండవలసిన అర్హతలుగలిగి సంస్థాన సర్వీసులో వున్నవారిని వుంచవచ్చును. (2) అర్హతలేకుండా ఉన్నత ఉద్యోగములలోవున్న వారికి వారి అర్హతలకు తగు ఉద్యోగము చూపించవలెను. వారు అంగీకరించనిచో వారికి పరిహారమిచ్చి తొలగించవచ్చును. (3) అర్హతలులేనివారికి పరిహారమిచ్చి పంపవచ్చును. (4) డిపార్టుమెంటు పరీక్షలు అర్హతలులేనివారికి జనవరి 1, 1949 నుండి రెండు సంవత్సరముల వ్యవధి ఇచ్చి అర్హతగడించుటకు అవకాశమివ్వవలెను.

జీతముల నిర్ణయమును, పరిహారముల పరించిన నియమములనుకూడ ప్రభుత్వము ప్రకటించినది.

కామన్వెల్తు ప్రధానుల కర్తవ్యం

లండను, ఏప్రిల్ 2: పైమాసంలో లండనులో కామన్వెల్తు ప్రధానులు సమావేశమైనప్పుడు, కామన్వెల్తులో చేరిన ఏరిమిద స్వతంత్రదేశాలు పరస్పరం ఏ సూత్రంపై సహకరించేది వారు నిర్ణయించవలసి గుంటుంది.

ఆగస్టులో రిపబ్లికు కానున్న ఇండియా సహకారంలో పాల్గొనాలంటే అందు కంటె సూత్రం చాలా అవసరం. ఈ సమస్య వల్ల ఏర్పడే ప్రతిబంధకాలను, పరిష్కరించాలని కామన్వెల్తు దేశాలు కోరుచున్నవి. కామన్వెల్తు ప్రాతిపదికలో మార్పు రాకపోవచ్చును. కాని బ్రిటిషు సింహాసనానికి బదులై ఉండే అధినేతాలకో ఇండియా రిపబ్లికు ప్రత్యేక సంబంధాలు పెట్టుకొనడానికి అవకాశం ఉం...

...

ఆస్థానకవి ప్రశంస

మదనపల్లి, ఏప్రిల్ 1: శతావధాని, కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారిని మదరాసు ప్రభుత్వంవారు ఆస్థాన కవిగ నియమించినందుకు హర్షించుచు, యిటీవల యిక్కడ జరిగిన తెలుగు పండితుల సభలో మైసూరు మహారాజ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగ నున్న విద్వాన్ కె. సుబ్బరామప్ప గారు శ్రీ వేంకటశాస్త్రిగారి కవిత్వమును, పాండిత్య ప్రతిభను కీర్తించిరి. విద్వాన్ జి. నరసింహశర్మ, విద్వచ్ఛిరోమణి ఎస్. ఎన్. భాస్కర్ గార్లు శాస్త్రిగారి సుగుణశీలాలను, విమర్శనా పటిమను ప్రశంసించిరి.

గుంటూరు

దివ్యజ్ఞాన సంఘ వైజ్ఞానికశాఖ యాజమాన్యాన ఆస్థానికవి శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారిని అభినందించుటకు మొన్న సాయంకాలం సభజరిగెను. మొట్టమొదట శ్రీ శాస్త్రిగారు పంపిన సందేశమును కొమరగిరి నరసింహారావుగారు చదివిరి. శ్రీ శాస్త్రిగారి కవిత్వమునుగూర్చి విమర్శనాపటిమ పాండిత్య ప్రకర్ష లనుగూర్చి వావిలాల సోమయాజులు, జమ్ములమడక మాధవరామశర్మ, పేరిరాజు వెంకటకృష్ణశర్మ, గోమఠం రామానుజాచార్యులు, కొల్లి సత్యనారాయణచౌదరి గార్లు ప్రసంగించిన అనంతరం విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యంగారు, శ్రీ శాస్త్రిగారిని ఆస్థానకవులుగా ఎన్నుకొన్నందుకు రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పి శ్రీ శాస్త్రిగారిని అభినందించిరి.

ఆంధ్రరాష్ట్రదీక్షాదినోత్సవం

బెంగుళూరు, ఏప్రిల్ 1: మైసూరు ఆంధ్రమహాసభ యాజమాన్యాన ఆంధ్ర రాష్ట్రదీక్షా దినోత్సవము, ఉగాదిమహోత్సవము ...

...

హరిజన దేవాలయప్రవేశం

...

"ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ సంబంధాలు తెగతెంపులు కాలేదు"

కాబూల్ రేడియో ప్రకటనకు కరాచీ రేడియో సమాధానం

కరాచీ, ఏప్రిల్ 2: పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రంలో తన విధానంపై ఆఫ్ఘన్ రేడియో సాగిస్తున్న దానికి పాకిస్థాన్ రేడియో ఎదురుదాడి ప్రారంభించినది. ఆఫ్ఘన్ సరిహద్దునవున్న పాకిస్థాన్ కొండజాతుల నుద్దేశించి పాకిస్థాన్ రేడియో ఆఫ్ఘన్ ఆరోపణలను ఖండిస్తూ ప్రచారం నేడు ప్రారంభించింది.

పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ రాజ్యాంగ సంబంధములు తెగతెంపులు జరుగనున్నవను వదంతులను కరాచీలోని ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయ ఉద్యోగి ఖండించెను. ...

...

వ్రాతమూలకంగా హామీ ఇచ్చియుండెను. ఈ లిఖితమైన ఒడంబడిక మావద్దనున్నది." అని మఖ్మూర్ చెప్పెను. కాబూల్‌లో తన రాయబార కార్యాలయమును ఎత్తివేయవలెనని పాకిస్థాన్ ఉద్దేశించటం లేదని నేటిరాత్రి ఇక్కడ అధికారవర్గాలు తెలియవచ్చెను.

దేశీయ వైద్య బిరుదులు

మదరాసు, ఏప్రిలు 2: మదరాసు ప్రభుత్వము దేశీయ వైద్యబిరుదుల వాడకమును గురించి ఈ క్రింది ఉత్తర్వులు చేసినది.

'ఏ' క్లాసు దేశీయవైద్యులుగ రిజిష్టరు కాబడిన వైద్యులు తమ పేరును, డాక్టరు అనుమాటకు ముందు (దేశీయ) అని వ్రాసి నచో డాక్టరు అని వ్రాసుకొనవచ్చును. వీరు తమపేరు చివర తమ విద్యా అర్హతలను ఉదహరించుకొనవచ్చును. రిజిష్టరు దేశీయ వైద్యుడని తప్పక వ్రాయవలెను.

'బి' క్లాసు దేశీయవైద్యులుగ రిజిష్టరు అయిన హకీములు, వైద్యులు పేరు ముందు "డాక్టరు" పదము వాడకూడదు. "హకీము" "వైద్యుడు" అని వాడవచ్చును.

యల్. ఐ. యం. సంఘమువారి విన్నపము ననుసరించి ఈ చర్య తీసుకొనబడినట్లు ప్రభుత్వము తెలుపుచున్నది.

జిల్లాబోర్డు కొత్త సభ్యులు

జులై 2న పదవీస్వీకరణ

మదరాసు, ఏప్రిల్ 2: విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురం యితర తమిళ జిల్లాల లోను కొత్తగ ఎన్నికైన జిల్లాబోర్డు సభ్యులు 1949 జులై 2న పదవీస్వీకారం చేయుదురని మదరాసు ప్రభుత్వము ప్రకటించినది.

రాష్ట్రంలో ఆహారస్థితి

మదరాసు, ఏప్రిల్ 2: (చెన్నపట్నం) ... 1949 మార్చి 12న ... 4,41,255 టన్నుల బియ్యం నిల్వవున్నవి. ...

...

బనగానపల్లి

...

వేమూరి రాంజీరావుగారు బందరులోని గవర్నమెంటు హరిజన హైస్కూలు నిర్వాహకత్వమునకు రాజీనామానిచ్చినట్లు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారు వ్రాసిరి.

ఈ మదరాసు మెడికల్ కాలేజీ హాస్పిటలు నుండి మైక్రోస్కోపు పోయినట్లు రిపోర్టు చేయబడినది.

టెండరు నోటీసు

తిరుపతి మునిసిపాలిటీ, తిరుపతి

గ్రంథమూలముగా తెలియచేయడ

మేమనగా 1949-50 సంII ఏప్రిల్ నె 1వ తేదీ మొదలు 4 సం॥ లకు [illegible] పనికి గాను సీలు [illegible] టెండర్లు కోరబడును. [illegible] వివరములు కోరవలసిన వారు [illegible] పనిచేయు కాలములో [illegible] రు 3-0-0 (స్టాంపులు కూడా మాత్రము) [illegible] పొందవచ్చును.

పని వివరములు.

మిద్దెపై కొన్నిలు పోలుకు యిరుప్రక్కల [illegible] మాసములు కట్టుటకు గాను.

ఎస్టిమేటు మొత్తము రూ 8,200/-

డిపాజిట్టు కట్టవలసిన మొత్తము రూ 415/-

బి. వి. నాయుడు,

21-3-49. కమీషనర్.

ప్రకటన

తెనాలి తాలూకా సంగం జాగర్లమూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సంగమేశ్వర స్వామివారి యీనాం భూములు మక్తాకు ఆయిదు సంవత్సరములకు దేవాలయ ఆవరణలోని 15-4-1949 వ తేది 9 గంటల లగాయతు ట్రస్టీల సమక్షమున పబ్లికు వేలము వేయబడును. పాటుపరతులు పాటకాలమందు ముందుగా తెలుపబడును.

కొత్త గోపాలకృష్ణయ్యా ప్రాలు,
మేనేజింగు ట్రస్టీ.

ప్రకటన

పబ్లిక్ రిలేషన్సు & పబ్లిసిటి ఆఫీసు, కలకత్తా రైల్వేస్

కలకత్తా నెం. 17 నేతాజి సుభాష్ రోడ్డుమీద ఈస్టు యిండియన్ రైల్వే హౌసులోనున్న కలకత్తా రైల్వేల (ఇ. ఐ. & బి. ఏ. రైల్వేలు) పబ్లిక్ రిలేషన్సు & పబ్లిసిటీ ఆఫీసు, 1949 ఏప్రిల్ 6 వ తేదీ నుండి కలకత్తా నెం. 14, 15, 16 గవర్నమెంటు ప్లేసు ఈస్టులోనున్న ఎస్ప్లనేడ్ మాన్షన్సుకు మార్చబడుచున్నది. ఉత్తర ప్రత్యుత్తరము లన్నియును క్రొత్త అడ్రసుకే పంపవలెను.

క్రొత్త ఆఫీసు టెలిఫోను నెంబరు సిటీ 1606.

పబ్లిక్ రిలేషన్సు & పబ్లిసిటి ఆఫీసరు, కలకత్తా రైల్వేస్.

30-3-1949.

ఆసియాకు "మెకార్థర్ పథకం"

స్టాసెన్ విజ్ఞప్తి

హెర్బ్రిక్, ఏప్రిల్ 1: ఆసియాలో [illegible] కమ్యూనిజమును అరికట్టుటకు "ఆసియా మార్షల్ పథకం" లేక "మెకార్థర్ పథకం" అంటూ ఒకటి చేయవలెననీ ఈ పథకం క్రింద సాలీనా కనీసం 100 కోట్ల డాలర్లు ఆయా దేశాలకు ఇవ్వవలెననీ, రిపబ్లికన్ పార్టీ లోని ప్రముఖుడు హెరాల్డ్ స్టాసెన్ విజ్ఞప్తిచేసెను.

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయపు 50వ స్నాతకోత్సవ సందర్భంలో స్టాసెన్ ఈ విధంగా ఉపన్యసించెను.

యూరోపియన్ దేశముల అవసరములను మన స్వంత ఆర్థికశక్తిని చూచుకొని, ఈ మొత్తమును 100 కోట్ల డాలర్లగా నిర్ణయించితిని. ఆసియాకు చేసే సహాయం ఆ ఖండంలోని గల ఒకానొక దేశము యొక్క కేంద్రప్రభుత్వం ద్వారా గాక, వివిధ రాష్ట్రముల అవసరములను, వివిధ స్థానిక ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని దీనిని విడివిడిగా చేయవలెను.

యుద్ధానంతరం మనం చేసిన మంచి పనులలోకెల్లా మార్షల్ కార్యక్రమం ఒక్కటే నిజంగా చెప్పుకోదగినది. దీనికి అనుగుణ్యమైన [illegible] ఒకదానిని ఆసియాలో కూడా వెంటనే వేసి, ప్రారంభించవలెను. దీర్ఘకాలిక దృష్టితో నింపిన వ్యవసాయంలో ఈ కార్యక్రమము కొనసాగించవలెను. మార్షల్ పథకం క్రింద యూరపులో స్వయం పోషకత్వానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వబడినదో, ఈ పథకం క్రింద ఆసియా స్వయం పోషకత్వానికి కూడా అంత ప్రాధాన్యం ఇవ్వవలెను. సోవియట్ దురాక్రమణను అరికట్టుటకై మనం సత్వరమే నష్టం కట్టుకొని కృషి చేయాలి. [illegible] కమ్యూనిస్టుల అధీనంలో లేని రెండవ భాగమును మనం ఒలపర్చవలెను." కమ్యూనిస్టు సిద్ధాంతమును [illegible] దానిని ప్రపంచమంతటా వివిధ మనసులలో నుండి పారద్రోలవలెనని స్టాసెన్ సూచించిరి.

విండ్సరు ప్రభువు లండనురాక

లండన్, ఏప్రిల్ 1: రాజుగారి అన్నగారైన విండ్సరు ప్రభువు ఫ్రాన్సునుండి లండనుకు వచ్చే సోమవారం వచ్చెదరని తెలియుచున్నది.

వారి తల్లిగారితో మార్ల్బరో భవనమునందు మకాము చేయుదురు. ఇంగ్లండులో [illegible] వారములుండురు. విండ్సరు ప్రభు దంపతులు ప్యారిసునగరంలో యీ సంవత్సరారంభమందు ఒక భవనము తీసికొని అచటనే ఉంటున్నారు. 1948 అక్టోబరులో విండ్సరు ప్రభువులు ఇంగ్లండుకు వచ్చియుండిరి. తిరిగి ఇప్పుడు వచ్చుచున్నారు.

చాంపరాను ప్రజల గాంధీనిధి విరాళం

చర్స్లంగా, ఏప్రిలు 1: గాంధిమహాత్ముడు దక్షిణాఫ్రికానుండి భారతదేశానికి వచ్చిన ప్రారంభదశలో మొట్టమొదటగా చాంపరానునందు సత్యాగ్రహోద్యమమును సాగించెను. ఈ చాంపరాను జిల్లా ప్రజలు గాంధిస్మారకనిధికి రూ 1,08,653 వసూలు చేసి గాంధిస్మారకనిధికి బాబూరాజేంద్రప్రసాదు గారికి పంపిరి.

బొంబాయికి సర్ బెనిగల్ రామారావుగారి రాక

బొంబాయి, ఏప్రిల్ 2: రిజర్వుబ్యాంకు క్రొత్త గవర్నరు సర్ బెనిగల్ రామారావు గారు లండనునుండి నేడు విమానములో బొంబాయి చేరారు. రేపు మంగళవారం నాడు ఢిల్లీ వెళ్ళి భారత ప్రధాని నెహ్రూ, ఆర్థికమంత్రి జాన్ మత్తాయిగారలతో సంప్రతించెదరని తెలిసినది. అనధికారములార్వకము గానవచ్చేవారం నుంచే రిజర్వుబ్యాంకు పని చూడెదననీ, జూలై 1 న అధికారరీత్యా కంగా బాధ్యత తీసికొనెదననీ రామారావు గారు చెప్పిరి.

పోపుకు గవర్నరు జనరల్ అభినందనములు

ఢిల్లీ, ఏప్రిల్ 1: రోమను కాథలిక్కు ప్రపంచ జగద్గురు వైన 12 వ పయస్ [illegible] అనుపోపు [illegible] పీఠము వహించిన పుణ్య దిన వార్షికోత్సవ సందర్భమున ఇండియా గవర్నరు జనరల్ సి. రాజగోపాలాచారి గారు భారతదేశ ప్రజల తరపునను భారత ప్రభుత్వము తరపునను అభినందన సందేశమును పంపిరి.

దేవాలయంలో దొంగతనం

ఒడిశా, మార్చి 31. [illegible] తాలూకా లింగాల గ్రామంలోని [illegible] [illegible]

ఖుదీరాం బోసు

ముజఫర్పూర్‌లో స్మారక చిహ్నం

ముజఫర్పూర్, ఏప్రిలు 2: 1908 లో ఖుదీరాం బోసు అనే యువకుడు ఇక్కడి జిల్లా జడ్జిగారి కుటుంబం [illegible] బాంబు విసిరాడు. [illegible] ఉద్యమంలో [illegible] అతడే. ఆ జిల్లా జడ్జిగారి భవనాన్ని అనంతరం బీహారు ప్రభుత్వం, ఏదానికి ఓ కూడాయి నామమాత్రపు అద్దెకు ఇచ్చేరు. అక్కడ ఖుదీరాం గారి కంచువిగ్రహం నెలకొల్పబడుతుంది. ఈ విగ్రహానికి నేడు శంకుస్థాపన జరిగింది.

ఈ శంకుస్థాపన నెహ్రూ చేయవలసి ఉండెను. ఆయన రానందున ఆయనస్థానే బాబూ బ్రిజకిశోరుప్రసాదు శంకుస్థాపన జరుపుతూ ఖుదీరాం బోసును ఈవిధంగా ప్రశంసించారు.

"ఖుదీరాం భారత విప్లవోద్యమానికి ఆది నాయకుడు. 1908లో ముజఫర్పూర జైలులో ఉరికంబంతో వధింపబడెను. స్వాతంత్ర్య మనేయుక్కు ఉచ్చరించరాని కాలంలో, ఒక బ్రిటిషు మేజిస్ట్రేటు తన దేశీయులకు చేసిన అపకారానికి పగ సాధించడానికి ప్రాణాలు తెగించి ముందుకు వచ్చాడు. అతను పేల్చిన బాంబు అనేక లక్షలమంది హృదయాలలో స్వాతంత్ర్య జ్యోతి వెలిగించింది. ఖుదీరాం అనేకమంది కాంగ్రెసు వాదులకు సహితం గురువయ్యాడు. అయితే వారు వేరు సాధనాలు అవలంబించారు.

ఖుదీరాం పేర కంచు విగ్రహమే కాక స్థానిక ఆస్పత్రిలో ఒక నేత్ర చికిత్సా శాఖకూడా నెలకొల్పబడుతుంది.

శంకుస్థాపన జరిగినచోట ఖుదీరాం బోసు కోర్టు విచారణలోనుంచి తీసుకుపోతున్న ఒక చిత్రము ప్రదర్శింపబడెను. దానిని చూచి అనేకమంది స్త్రీలు కంట నీరుపెట్టిరి.

నెహ్రూ నిరాకరణ

ఖుదీరాం బోసు స్మారక చిహ్నానికి భారతప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపనచేయడానికి తిరస్కరించెను. ఖుదీరాంబోసు రాజకీయ విధానమును విశ్వసించి నవాడు కాకపోవుట చేత, అహింసాసిద్ధాంతము ననుసరించి పండిత నెహ్రూ తిరస్కరించెను.

బర్మా మంత్రివర్గం

ఆరుగురు మంత్రుల రాజీనామా

రంగూను, ఏప్రిల్ 2: బర్మా ప్రధానమంత్రి థాకిన్‌నూ తన మంత్రులు ఆరుగురు మంత్రిపదవులకిచ్చిన రాజీనామాను అంగీకరించినట్లు అధికారరీత్యా ప్రకటింపబడినది. ఈ ఆరుగురిలో ఉపప్రధాని, విదేశాంగశాఖమంత్రి అయిన యుక్యాన్‌నీన్, వ్యవసాయశాఖామంత్రి థాకిన్‌టిన్ కూడా ఉన్నారు.

రాజీనామా నిచ్చిన ఆరుగురు మంత్రులలో నలుగురు సోషలిస్టు పక్షానికి చెందినవారు. ఇద్దరు సోషలిస్టు పక్షానికి అనుబంధ సంస్థగా ఉన్న "పసుపు పట్టీ" ప్రజా సేవక సంఘానికి చెందినవారు.

మిగిలిన మంత్రులు రాజీనామా ఇవ్వడంతో థాకిన్‌నూ మంత్రివర్గంలో ఇప్పుడు 11 మందిమాత్రమే ఉన్నారు.

రంగూన్‌కు ఎదురు ప్రాంతం తెల్లపట్టీవారి వశం

రంగూను, ఏప్రిల్ 2. ఇరవాడి నది ఈ తీరమందున రంగూనుకు ఎదురుగా ఉన్న ప్రాంతము మొత్తం తెల్లపట్టీవారి వశమైపోయినట్లు బర్మాప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఫ్రాంకో స్పెయిన్‌ను సమితి పరిగణిస్తుందా?

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 1: వచ్చేవారం తిరిగి లేక్‌సక్సెస్‌లో సమావేశమైనప్పుడు, ఐక్యరాజ్యసమితి, ఫ్రాంకో స్పెయిన్ రాజ్యాన్ని పూర్తిగా కాకపోయినా కొంతవరకైనా పరిగణించగలదని అయితే తీవ్ర వాదప్రతివాదముల అనంతరం గాని యిది జరుగదని, యిక్కడి అభిజ్ఞులనుచున్నారు. జనరల్ ఫ్రాంకో ప్రభుత్వంపట్ల యింతవరకూ అవలంబించిన వైఖరిని ఐక్యరాజ్యసమితి మార్చుకోవలెనని చేసుకొనుటకు కొన్ని లాటిన్ అమెరికన్ రాజ్యాలు ప్రయత్నిస్తున్నవి. అంతర్జాతీయ వ్యవహారాలలో స్పెయిన్ స్థితి [illegible]

పత్రికలిచ్చే సత్కారకాన్కలు

స్వీకరించుటా? తిరస్కరించుటా?

మద్రాసు, ఏప్రిల్ 2

మంత్రులు సంఘాలు [illegible] వచ్చే సత్కార కాన్కలు స్వీకరించాలా లేక తిరస్కరించాలా అనే సమస్యమీద మంత్రి [illegible] ప్రశ్న ఉత్పన్నమైనది. అమెరికన్ స్థానిక శాఖా మాతృసంస్థలు [illegible] గత సంవత్సరం లో ఒకచోట శంకుస్థాపనోత్సవం చేశారు. ఆ సందర్భంలో ఆ నిర్వాహకులు ఒక గొడుగు తాపి ఒకటి కానుకగా ఇచ్చారు. అట్లా ఇచ్చినమాట వాస్తవమేనా? ఇస్తే మంత్రులు పుచ్చుకోవచ్చునా అనే ప్రశ్న ప్రధాని సమాధానం ఇవ్వాలని శ్రీ కళ్లెం కొండ రాఘవయ్యగారు అసెంబ్లీకి పంపించారు.

ఈ సందర్భంలో జ్ఞాపక చిహ్నంగా ఇచ్చే కానుకలుగాని, పూలపాలక సంఘాలు [illegible] ఇచ్చే సత్కారాలుగాని అంగీకరించక పోయినట్లయితే వారికి పరాభవమైనట్లేననీ, అట్టి పరిస్థితిలో [illegible] అట్టివి ఇచ్చినప్పుడు పుచ్చుకోరాదని ఎక్కడా తమకు తెలిసినంత వరకు నిషేధం లేదని స్థానిక శాఖా మంత్రులు అభిప్రాయ మిచ్చారట.

దానిపై ప్రధాని తన అభిప్రాయాన్ని తెలుపుతూ అట్టి కానుకలు ఇచ్చినప్పుడు వాటిని ఆయా సంస్థల కివ్వడమో, ప్రభుత్వంలో తమకు అలవాటు అని, మంత్రులు వారి అభీష్టము ప్రకారంగా సత్కార కానుకలు స్వీకరించుట గాని, లేక వారికే ఇచ్చివేయుట గాని జరుపవచ్చునని సహచరులకు సూచన చేసినట్లు తెలియుచున్నది.

ఇనాం అద్దె కంట్రోలు బిల్లు

ఇనాం అద్దె కంట్రోలు బిల్లు నాలోచించుటకు శనివారం మధ్యాహ్నం న్యాయశాఖా మంత్రి మాధవ మీనన్ అధ్యక్షతను సెలెక్టు కమిటీ సమావేశమయ్యెను. క్లాజు లన్నిటినీ చర్చ పూర్తిచేసి 20 వ తేదిన సభా వేళ ముగింపు తీర్మానించిరి.

మద్యనిషేధ ప్రచారకులు

గ్రామాలలో మద్యనిషేధ ప్రచారం సాగించుటకై 445 ప్రచారకులను మద్రాసు ప్రభుత్వమువారు నియమించిరి. తాలూకాకు ఇద్దరు చొ॥న ప్రచారకులు ఉందురు. కల్లుపట్టే గ్రామం వంటి గ్రామాల్లో ఆరువారాలు వీరికి శిక్షణ ఇవ్వబడును. ఆరు మాసాలు మందు ఉద్యోగ మిచ్చి పంపెదరు. వారి పనిని బట్టి ఖాయము చేయుదురు. మద్యపానమును నిషేధించుటే గాక, సేవ బుద్ధితో వారిలో పురికొల్పుట, గ్రామముల సర్వతోముఖాభ్యుదయమునకు పనిచేయుట ముఖ్యప్రచారకుల కర్తవ్యము.

బీడీఫ్యాక్టరీల తగవు

కరీం, రాజమహాల్, బాపు [illegible] బీడీ ఫ్యాక్టరీలలో వచ్చిన తగాదాపై కార్మిక పరిష్కార సంఘంవారు కనీస వేతనము నెలకు 22 8-0 అని నిర్ణయించిరి. హెచ్చు సరల అలవన్సు రు. 17 8-0 ఇవ్వవలెను. ఇది 1-10-48 నుంచి పరిష్కారము ప్రమలించబడిన నెలలో పుగాబకాయిలలో - హాజరు [illegible] కార్మికుల సహాయనిధి [illegible] కరీం బీడీ ఫ్యాక్టరీలవారు ఏర్పాటు [illegible] సౌకర్యములున్నా కార్మికులు అనుభవించవలెను. ఈ పరిష్కారం ఏడాదివరకు వర్తించును.

చరకు ఫ్యాక్టరీల సెలెక్టు కమిటీ

చరకు ఫ్యాక్టరీల బిల్లు సెలెక్టు కమిటీ వారు ఏప్రిల్ 13 నుంచి 17 వరకు సామర్లకోట, పాలూరు, బొబ్బిలి మున్నగు ఆంధ్రదేశ ప్రాంతముల పర్యటించెదరు.

శ్రీ వేముల కూర్మయ్యగారు

గౌ॥ వేముల కూర్మయ్యగారు శనివారం ఉదయం నాగపూర్ వెళ్ళిరి. 4 వ తేదీ బయలుదేరి తిరిగివచ్చెదరు.

శ్రీ ప్రకాశం గారు 2వ తేదీ మధ్యాహ్నం బొంబాయి మీదుగా ఢిల్లీ వెళ్ళిరి.

నెల్లిమర్ల జ్యూట్‌మిల్లు కార్మిక తగవు

మద్రాసు, ఏప్రిల్ 2 నెల్లిమర్ల, చిట్టివలస జ్యూట్‌మిల్లు యజమానులకు, సిబ్బందికి మధ్య సిబ్బంది వర్గీకరణ విషయములోను, వేతనములు, సీనియారిటీ ప్రమోషన్, కరువుభత్యము, పించను, ప్రావిడెంటు ఫండు, సెలవులు, నెల్లిమర్ల సిబ్బంది గృహాదియాను సర్దింపు సందర్భమున ఏర్పడిన తగవు పరిష్కారము నిమిత్తము పారిశ్రామిక ట్రిబ్యునలుకు పంపబడినది.

ఉద్యోగ వార్తలు

మద్రాసు, ఏప్రిల్ 2 మద్రాసు కలెక్టరు [illegible] [illegible]

ఇండియా పార్లమెంటులో మరి మూడు క్రొత్త బిల్లులు

భారతదేశానికి వచ్చే పాకిస్థాన్ వారిపై నిఘా

క్రొత్తఢిల్లీ, ఏప్రియల్ 2: పాకిస్థాన్ దేశంలో ప్రవేశించటాన్ని, ఆయా ంతాలలో మసలటాన్ని కంట్రోలు టానికి ప్రభుత్వానికి అధికారం ప్పించాలని కోరుతూ దిశీక మంత్రి, మోహన్ గ్గానా అధినివేశ పార్లమెంటులో రోజు ఒక బిల్లును ప్రతిపాదించారు.

ఇండియా రైల్వే చట్టానికి వేరొక సవరణ

రైల్వేశాఖ, సాధారణ నిబంధనలన్నీ, సంస్థానాలకు కూడా వర్తింప చేయాలని కోరుతూ రైల్వే శాఖామంత్రి కె. సంతానంగారు పార్లమెంటులో ఈ రోజు 1980 ఇండియా రైల్వే చట్టానికి వేరొక సవరణ ప్రతిపాదించారు.

ఆర్థిక మంత్రికోరే ఇతర సవరణలు

ఈదిగువ శాసనాలకు సవరణలుకోరుతూ ఆర్థికమంత్రి జానమత్తయ్, మొత్తంగా ఒకే బిల్లురూపంలో ప్రతిపాదించారు.

(1) 1922 రాబడి పన్ను చట్టం.
(2) 1947 వ్యాపార లాభాలచట్టం.
(3) 1948 రాబడిపన్ను (సవరణ) ఆర్డినెన్సు.
(4) ,, ,, (పరిశీలనా సంఘం) ఆర్డినెన్సు.

ఈ బిల్లుద్వారా, యీదిగువ ప్రయోజనాలు సాధింపబడుతున్నయ్.

1. ప్రభుత్వం పారిశ్రామికులకు కలుగచేస్తామని వాగ్దానం చేసిన సౌకర్యాలను అమలులోకి తేటం.

(2) ప్రస్తుతం ప్రత్యేక కార్యక్రమంగా వాడుతీరుతున్న తాత్కాలిక ... ఆ పరిస్థితి ... కాలపరిమితి పెంచి శాసనరూపంగా అంగీకరించటం.

(3) రాబడిపన్ను పరిశీలనా సంఘం వారికి ఆయా ప్రత్యేక వ్యవహారాలలో, అవసరమని తోచేయెడల ప్రతివాదులకు నివేదికలు సమర్పించుకోటానికి అవకాశమిచ్చే అధికారం కలుగజేయటం.

రాబడి పన్ను చట్టానికి మరి రెండు చిన్న సవరణలు కూడా ప్రతిపాదింపబడినై.

(1) సొంత కంపెనీల యజమానుల సొంత ఆస్తులనుంచి, ఆయా కంపెనీల నుంచి రాబట్టటానికి వీలులేని రాబడి పన్నును, రాబట్టే అధికారం కోరుతూ (2) రాబడిపన్నులు ఎగబెట్టే అవకాశంలేకుండా చేయటానికి వేరొక సవరణ: దాని ప్రకారం, ఇండియా పౌరుడు కాని వాడెవడూ, రాబడిపన్ను యేమికట్టవలసిన బకాయిలేదనే ధ్రువపత్రాన్ని పొందితేనేగాని దేశంవిడిచి వెళ్ళరాదు. ఇట్లాంటి శాసనాలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సింహళం మొదలైన చాలా దేశాల్లో అమల్లో వున్నయ్. పాకిస్థాన్ కూడా ఈలాంటి శాసనాన్ని ఒకదాన్ని చేసింది. పన్ను విధింపును సంబంధించి కూడా ఒకటి రెండు సవరణలు ప్రతిపాదింపబడినై.

పుదుక్కోటకు సివిల్ కోర్టులు

మదరాసు, ఏప్రిల్ 2: పుదుక్కోట సంస్థానములో ఇప్పుడువున్న న్యాయస్థానముల స్థానే 1949 ఏప్రిల్ 1 నుంచి సబ్ కోర్టు, రెండు జిల్లామునసబుకోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వము అనుమతించినది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కెమికల్ టెక్నాలజీ శాఖ అభివృద్ధి

కేంద్రప్రభుత్వ ధనసహాయం: 8 లక్షల మంజూరు: కొత్తగా "ఫార్మసీ" శాఖ ఏర్పాటు

వాల్తేరు, ఏప్రిల్ 2: భారత ప్రభుత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి టెక్నాలజీ శాఖ విస్తరణకు, అభివృద్ధికిగాను ఏకమొత్తముగ రు. 7,70,000 ల గ్రాంటును ప్రతి ఏడాదికీ 88 వేల రూపాయలను మంజూరు చేసినదని రిజిస్ట్రారుగారి ప్రకటన తెలియజేస్తున్నది. టెక్నాలజీ శాఖలో నే 'ఫార్మసూటికల్స్' అనే క్రొత్త శాఖను కూడ ఈ ధనసహాయము ద్వారా విశ్వవిద్యాలయము ఏర్పాటు చేయవలెను.

ఇందు నిమిత్తమై నూతన భవన నిర్మాణమునకు రు. 3,80,000 లు, పనికరముల సేకరణకు రు. 3,90,000 లు ఖర్చగునని కూడ ఇదే ప్రకటన తెలుపుచున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలరుగారు భారత ప్రభుత్వము ఉదారముతో ఈ ధనసహాయము చేసినందుకు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

రసాయనిక టెక్నాలజీ తరగతిలో ఇప్పుడు 12 మంది విద్యార్థులను మాత్రమే విశ్వవిద్యాలయం చేర్చుకుంటున్నది. ఇక మీద 21 మంది విద్యార్థులను రసాయనిక టెక్నాలజీ తరగతిలోనూ, 18 మందిని 'ఫార్మసీ' (ఔషధోత్పత్తిశాఖ) తరగతిలోనూ చేర్చుకోడానికి వీలవుతుంది. విద్యార్థులను యావద్భారత దేశాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని ఎన్నుకుంటారు.

8 వేల కమ్యూనిస్టు సైనికుల హతం

నాన్కింగ్, ఏప్రిల్ 2: చైనా జాతీయప్రభుత్వము కొంటనునందే ఉండగలదని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు తెలిపెను రాజకీయ విషయములందు ప్రధానిక సలహానివ్వడానికి మంత్రివర్గము నాంకింగు నందే యుండును. కాని, నిత్యకృత్య కార్యములకు ప్రభుత్వశాఖలన్నియు నాంకింగునందే యుండునట.

హాంకోకు ఉత్తరముగా 40 మైళ్ళ దూరమునవున్న హోయూనాను ప్రభుత్వ సేనలు పట్టుకొనినవని వారి సైనికవార్తా సంస్థ నేడు తెలిపెను. కమ్యూనిస్టు సైనికులు 8 వేలమంది హతులై 10 వేలమంది గాయపడిరట.

సివిల్ ఉద్యోగులకు కమ్యూనిస్టునాయకునివిజ్ఞప్తి

నాన్కింగు, ఏప్రిల్ 2: ప్రభుత్వసివిల్ ఉద్యోగులందరు తమపక్షములో చేరవలెనని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మౌత్సేటుంగ్ నేడు పెపింగ్ రేడియో ద్వారా విజ్ఞప్తి చేసెను. తప్పులు, ఒప్పులుకల భేదము తెలుసుకొనిన చాలు. ఎవరైనాసరే వారిని తాము ఆహ్వానించుచున్నామని తెలిపెను.

పాలకవర్గాలలో తాగుడు లాంఛన


శ్రీ రాజగోపాలాచారి నిరసన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: సికందరాబాదులో రేపు జరుగనున్న అంతర్జాతీయ సురాపాన వినిమయల సంస్థకు చెందిన మైసూరు హైదరాబాదు గ్రాండు లాడ్జి యొక్క 10వ వార్షిక సమావేశానికి సందేశంపంపుతూ ఇండియా గవర్నరు జనరలు రాజగోపాలాచారి ఈ విధంగా చెప్పారు:

"పాశ్చాత్యులకే సురాపానం పై వ్యామోహం ఏర్పడి, ప్రజలలో తాగుడు దురభ్యాసం తగ్గించడానికి వారు, ఉద్యమాల ప్రయోజనం లేకుండా, కృషిచేస్తూ ఉన్న సమయాన ప్రాక్పశ్చిమాలలో, ప్రత్యేకించి ఇండియాలో, మన సంప్రదాయాలూ ఆచారాలూ సురాపానానికి విరుద్ధంగా ఉన్నప్పటికీ, ఇక్కడి పాలక గ్గానవారూ అధికారులూ సురాపానం లాంఛనంగా చేయడం శోచనీయం. ఎవరికీ నొప్పికలిగించటం ఇష్టంలేక ఇంకా అస్పష్టంగా చెప్పారు.

"సురాపానం ధనికుల జన్మహక్కు కాదు, పారస్వాతంత్ర్య చిహ్నంకాదు. అది విషం. శ్రామికవర్గం వారు భరించలేని వ్యసనం. డబ్బుగలవారు ఈ వ్యసనాన్ని సాగించి పేదలను ఆకర్షించడం ద్రోహం. ఈ దురభ్యాసం పట్ల మనము మరెంతో తీవ్రమైన ఖచ్చి అవలంబించాలని నా కోరిక.

"ప్రజల వివేచనాశక్తిని చంపి, మనోదౌర్బల్యానిబలహీనపరచేవస్తువులపైపన్నులు వేసి ఆదాయం రాబట్టడం సులభం. కాని మనం న్యాయంగా వ్యవహరించాలంటే పరోక్షపన్నులు వేసి విధించేటప్పుడు పేదవారిపై భారం పడకుండా చూడాలి. సారాయీలపై పన్ను ద్వారా వచ్చిన ఆదాయం పేదప్రజల పానీయాలనుంచి వచ్చిందిగాని ధనికులు తాగే విస్కీ బ్రాందీ సాలనుంచి రాలేదు".



"క్రొత్త వాక్సుహాల్" కార్లు

యుద్ధానంతరం తయారైన క్రొత్త వాక్సుహాల్ కార్లు—వెలాక్సు, వైవరన్—ఇప్పుడే వచ్చియున్నవి. ఇవి డిజైనులోను, తీరునందును, పనిచేయుటలోను విశేషమైన నూతనాంశములు కలిగియున్నవి. బ్రిటనులో హార్సుపవర్ ననుసరించి పన్ను వేయుటను తొలగించిన పిమ్మట ఇతర దేశములకు ఎగుమతికిగాను ఈకార్లు ప్రత్యేకించి తయారు చేయబడినవి. ఇవి పాత వాక్సుహాల్ కార్ల ఉత్తమ లక్షణములన్నిటిని కలిగియుండి పెట్రోలు అతి తక్కువగ వాడునట్లు తయారుచేయబడినవి. వెలాక్సుకారు 6 సిలెండర్లతో 18 హార్సుపవర్ కల సెలూన్, వైవరన్ 4 సిలెండర్లతో 12 హార్సుపవర్ కల సెలూన్. రెండు కార్లకును విశాలమైన నాలుగేసి సీట్లు ఉన్నవి. లగేజికి స్థలము మామూలుగ ఉండుదానికన్న ఎక్కువగ నున్నది.

వెలాక్సు కారు అతి వేగముగా పోగలదు. అయినను పెట్రోలువాడుక మిక్కిలి తక్కువైనది. దీని బలావుకు ఇది మిక్కిలి శక్తివంతమైయున్నది. సాధారణ వేగములో గాలన్ పెట్రోలు 25-28 మైళ్ళువచ్చును.

వైవరన్ కారు ఇంకను తక్కువ ఖర్చు కలది. సాధారణ వేగమున దీనికి గాలన్ పెట్రోలు 33-35 మైళ్ళువచ్చును. వేగంగా నడచుటకును, తేలికతో కూడిన ఆకారమునకును ఈ కారు ఈ తరగతి శక్తి కలిగిన కార్లలో ఉత్తమ స్థానము కలిగియున్నది.

వాక్సుహాల్ క్రొత్త కార్లు బహు తక్కువగా నుండునట్లు నిర్మింపబడినవి. ఆధునికమైన ఇంజను డిజైను, అనేకమైన విశేషాంశములు కలిగియున్నవి. గట్టితనమునకును, సౌకర్యమునకును అందమునకు తోడ్పడు ప్రత్యేకలక్షణము లనేకము కలిగియున్నవి. ఈ క్రొత్త వాక్సుహాల్ కార్ల పచిత్రప్రకటన ఒకటి ఈ పత్రికలో స్థలాంతరమున ఉన్నది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Tambu Chetty St, Madras.